

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

సోమవారం 7-7-2025 పేజీలు: 8





# ఇంట్లో ఈగల మోత బయట పల్లకి మోత

- గాలిలో పోరుగు సేవల ఉద్యోగులు
- చోద్యం చూస్తున్న వీఎంఆర్డీఏ అధికారులు
- 10 ఏళ్లు పైగా చాకిరీ చేసినా ఫలితం లేదంటున్న ఉద్యోగులు

(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)

వీఎంఆర్డీఏలో ప్రభుత్వ శాఖలన్నింటి కంటే పద్ధతులు విభిన్నంగా ఉంటాయి. ఊరంతా ఒక రూలు..ఇక్కడొక రూలు నడుస్తోంది. అందుకు తాజా ఉదాహరణ పొరుగు సేవల ఉద్యోగుల ఉదంతమే. పరిపాలన, ప్రణాళిక, ఇంజనీరింగ్, ఎస్టేట్ ఎకౌంట్ తదితర విభాగాల్లో దాదాపుగా 100 మందికి పైగా పని చేస్తున్నారు. వీరిలో దాదాపుగా 50 మందికి స్థాయి పెంచుతూ జీతాన్ని కూడా ఆ మేరకు పెంచాల్సి ఉంది. నిబంధనల మేరకు 10 ఏళ్లు సర్వీసు పై బడ్డ పొరుగు సేవల ఉద్యోగులకు (తరువాయి 2వ పేజీలో)

# గిరిప్రదక్షిణకు ట్రాఫిక్ మళ్లింపులు..!

- వాహనాల రాకపోకలకు షరతులు వర్తిస్తాయి
- 9 తేదీ ఉదయం నుండి 10 తేదీ సాయంత్రం వరకు కొనసాగనున్న ఆంక్షలు
- నిర్దేశిత ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ చేయాలి
- ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసుల విజ్ఞప్తి



(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)

సింహాచలం శ్రీ లక్ష్మినృసింహ స్వామి వారి గిరిప్రదక్షిణ సందర్భంగా ఈ నెల 9 తేదీ ఉదయం 6 గంటల నుండి (తరువాయి 2వ పేజీలో)




# కనక మహాలక్ష్మీ అమ్మవారి ధర్మకర్తల మండలికి పోటీ..




7వ పేజీలో









(మొదటి పేజీ తరువాయి)

## ఇంట్లో ఈగల మోత.. బయట పల్లకి మోత

స్థాయి పెంచుతూ జీతాన్ని పెంచడం ఆనవాయితీగా వస్తోంది. ఇలా గత కొన్నేళ్లుగా వీఎంఆర్‌డీఏలో జరుగుతోంది. బోర్డు సమావేశంలో తీర్మానాన్ని పెట్టి ఆమోదించడం ద్వారా ఉద్యోగులకు మేలు చేసే కార్యక్రమానికి శ్రీకారం చుడతారు. వీఎంఆర్‌డీఏ సంక్షేమాన్ని మరచిపోయి పక్కా రియల్ ఎస్టేట్ సంస్థగా మారిపోయింది. అందుకు ఇటీవల జరిగిన బోర్డు సమావేశమే సాక్ష్యంగా నిలుస్తోంది. బోర్డు అజెండాలో వ్యాపార అంశాలకు, రాజకీయ నాయకుల ప్రయోజనాలు సమకూర్చుకునేందుకు మాత్రం ప్రాధాన్యత ఇచ్చారు. గతంలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ ఛైర్మన్ గా పని చేసిన భూమా నాగిరెడ్డి వీఎంఆర్‌డీఏ ఉద్యోగుల సంక్షేమంపై బోర్డును నిలదీశారు. ఊరందరికీ ఇళ్లను సమకూర్చే సంస్థ అందులో పని చేస్తున్న ఉద్యోగులకు గూడును ఎందుకు సమకూర్చలేదంటూ అధికారులను ప్రశ్నించారు. ముందు ఇల్లు చక్కదిద్దుకుని ఆ తర్వాత ఊరును తీర్చిదిద్దాలని ఎద్దేవా చేశారు. కానీ వీఎంఆర్‌డీఏ అధికారులు మాత్రం ఊరంతా చక్కదిద్దేద్దా మని చూస్తున్నారు కానీ తమ సంస్థలోని చిరు ఉద్యోగుల పట్ల అధికారులు నిరంకుశంగా వ్యవహరించడాన్ని అంతా తప్పుబడుతున్నారు. ప్రధాన విభాగాల్కైన కమిషనర్ పేషీ, సెక్రటరీ పేషీ, సీయూపీ పేషీలలో కీలక పాత్ర పోషించి ఎక్కువ సేవ చేస్తున్నది ఈ పొరుగు సేవల ఉద్యోగులే. తెల్ల వార నుంచీ ఉన్నతాధికారుల ముందు తిరుగాడుతున్నా వారి బాగోగులు పట్టించుకోవడం లేదన్న వాదనలు వినిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే కనీసం ఏ నెల జీతం ఆ నెల చేతికొచ్చే పరిస్థితి లేదంటూ ఉద్యోగులు కన్నీరుమున్నీరవుతున్నారు. రెండు మూడు మాసాలకోసారి జీతాలు వేస్తున్నారని ఈలోగా తాము కుటుంబాలను ఎలా నెట్టుకురావాలంటూ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొరుగు సేవల ఉద్యోగులు తమ గోడును ఉన్నతాధికారులకు చెప్పుకుందామని పేషీలకు వెళుతుంటే తోటి ఉద్యోగులే అడ్డం పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో పొరుగు సేవల ఉద్యోగుల గురించి పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. గత కొన్నేళ్లుగా 10 ఏళ్లు నిండిన పొరుగు సేవల ఉద్యోగులను వీఎంఆర్‌డీఏ పట్టించుకోవడం లేదు. తమను కూడా స్థాయి పెంచాలని ప్రాధేయపడినా అందుకు ఉన్నతాధికారులు ససేమిరా అంటున్నారు. ఇన్నేళ్లు చేసిన సేవకు గుర్తింపుగా కాస్త స్థాయి పెరుగుతాదని ఆశించిన పొరుగు సేవల ఉద్యోగులకు అడుగడుగునా ఛీత్కారాలే ఉంటున్నాయని ఆవేదన చెందుతున్నారు.

## నేడు జీవీఎంసీలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం





**విశాఖపట్నం, జులై 6, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోను, అన్ని జోనల్ కార్యాలయాలలోనూ "ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం" 2025 జులై 7వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు నిర్వహించబడునని విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు. కావున, నగరంలో పారిశుద్ధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, నీటి సరఫరా, వీధి దీపాలు,హారికల్చర్, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై జులై 7వ తేదీ సోమవారం ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 1.00 గంట వరకు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో నగర ప్రజలు అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు, జివిఎంసి కమిషనర్ కేతన్ గార్గ్ తెలియచేశారు.

## నేడు గురుకులంలో మిగులు సీట్లకు కౌన్సెలింగ్

**బాడంగి, జూలై 6, మేజర్ న్యూస్:** డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం,(బోయ్స్) బాడంగి లో 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో మిగిలిన ఖాళీ సీట్ల భర్తీ కోసం కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ జి. వరప్రసాద్ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూఖాళీగా ఉన్న సీట్లు 5వ తరగతిఎస్.సి లకు 30 సీట్లు,బి.సి-సి లకు 10 సీట్లు, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం: ఎంపీసీ గ్రూప్ లో ఎస్.సి 02,బి.సి-సి 04ఎస్.టి 01, బైపీసీగ్రూప్ లో ఎస్.సి 16,బి.సి-సి 05,ఎస్.టి 03, క్యాట్ గిరిలో చొప్పున ఖాళీలు ఉన్నాయని ఇప్పటికీ సీటు పొందని అర్హత కలిగిన అభ్యర్థులు ఈనెల 7వ తేదీన సోమవారం(నేడు)మధ్యాహ్నం 1 గంటకు నెల్లిమర్లలోని డా. బి.ఆర్. అంబేద్కర్ గురుకులం కు హాజరై కౌన్సెలింగ్ లో పాల్గొని తగిన ధ్రువపత్రాలు సమర్పించి సీటును ఖరారు చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు.

# గిరిప్రదక్షిణకు ట్రాఫిక్ మళ్లింపులు..!

(మొదటి పేజీ తరువాయి)



10 తేదీ సాయంత్రం 5 గంటల వరకు గిరిప్రదక్షిణకు, స్వామి వారి దర్శనమునకు వచ్చే భక్తుల వాహనాల పార్కింగ్ స్థలాలు, రాకపోకలు మళ్ళింపు ల పై విశాఖ నగర పోలీస్ శాఖ పలు సూచనలు చేసింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనల గురించి పోలీస్ అధికారులు పలు వివరాలను వెల్లడించారు.9 న ఉదయం 6 గంటల నుండి 10 సాయంత్రం 5 గంటల వరకు గోపాలపట్నం పెట్రోల్ బంక్ జంక్షన్ వైపు నుండి అదేవిధముగా అడవివరం జంక్షన్ వైపు నుండి సింహచలం వైపు నుండి ఎటువంటి వాహనముల రాకపోకలు అనుమతింపబడవని తెలిపారు.కాలినడకన వెళ్లేందుకు మాత్రమే అనుమతించబడునని చెప్పారు.

వాహనదారులు అడవివరం జంక్షన్ వద్ద నున్న పార్కింగ్ స్థలము లోను అదేవిధముగా పాత గోశాల జంక్షన్ వైపు నుండి వేపగుంట వైపు నున్న బీఆర్టీఎస్ రోడ్డులో నిర్దేశించిన పార్కింగ్ స్థలం లో పార్కింగ్ చేసుకొని కాలినడక లేదా ఫ్రీ బస్సు ల్లో మాత్రమే తొలిపావంచ వద్ద కు వెళ్లాలని పేర్కొన్నారు. 9 ఉదయం 6 గంటల నుండి 10న సాయంత్రం 5 గంటల వరకు నేషనల్ హై వే పై వెళ్ళు వాహనాలను ఎన్ ఏ. డి.జంక్షన్ నుండి ఆనందపురం జంక్షన్ అదేవిధముగా ఆనందపురం జంక్షన్ నుండి ఎన్. ఏ. డి. జంక్షన్ ల మధ్య హనుమంతవాక , మద్దిలపాలెం జంక్షన్ ల మీదుగా ఎటువంటి సరకు రవాణా వాహనాలను అనమతించడం జరగదని చెప్పారు. కలకత్తా,శ్రీకాకుళం,విజయనగరం వైపు నుండి అనకాపల్లి,విజయవాడ, చెన్నై వైపు పోవు అన్ని భారీ వాహనాలను ఆనందపురం వద్ద పెందుర్తి సబ్బవరం మీదుగా అనకాపల్లి వైపు మళ్ళించ బడునని తెలిపారు.అదేవిధముగా ఎలమంచిలి,పరవాడ,అనకాపల్లి వైపు నుండి శ్రీకాకుళం, విజయనగరం వైపు వెళ్ళు అన్ని వాహనములను లంకెలపాలెం వద్ద సబ్బవరం, పెందుర్తి మీదుగా ఆనందపురం వైపు మళ్ళించ బడునని పేర్కొన్నారు.షీలానగర్ జంక్షన్ మీదుగా ఎన్.ఏ. డి.వెళ్లే పోర్ట్ వాహనాలను, 100 ఫీట్ రోడ్డు జంక్షన్ మీదుగా వెళ్లే గంగవరం పోర్ట్, స్టీల్ ప్లాంట్ వాహనాలను ఎన్ ఏ.డి, మద్దిలపాలెం జంక్షన్ వైపు నకు అనుమతించ బడవని స్పష్టం చేశారు.సదరు వాహనాలను లంకెలపాలెం, సబ్బవరం మీదుగా వెళ్ళవలెనని సూచించారు. ఎన్.ఏ.డి..తాటిచెట్లపాలెం జంక్షన్ ల మధ్య నేషనల్ హై వే పై వాహనముల రాకపోకలు నిషేదించడమైనదని తెలియజేశారు. ఎన్.ఏ.డి.జంక్షన్ - కంచరపాలెం మెట్టు బి.ఆర్.టి.ఎస్ రోడ్డు మీదుగా తాటిచెట్లపాలెం జంక్షన్ కు చేరుకొనవలెనని పేర్కొన్నారు.కాలినడకన వెళ్ళుటకు మాత్రమే ఈ మార్గం అనుమతించబడునని తెలిపారు. ఎన్.ఏ.డి.కొత్త రోడ్డు నుండి, పెందుర్తి వైపు నుండి సింహాచలంకు వచ్చే బస్సులను,ఇతర వాహనాలను వేపగుంట జంక్షన్ అప్పన్నపాలెం మీదుగా పాత గోశాల జంక్షన్ వరకు మాత్రమే అనుమతించబడునని వెల్లడించారు. హనుమంతవాక,సత్తర్వు జంక్షన్ వైపు నుండి వచ్చే బస్సులను అడవివరం జంక్షన్ వరకు మాత్రమే అనుమతించబడునని తెలిపారు.గోపాలపట్నం పెట్రోల్ బ్యాంకు జంక్షన్ నుండి పాత గోశాల జంక్షన్ మీదుగా అడవివరం జంక్షన్ ల మధ్య ఆటో ల రాకపోకలు పూర్తిగా అనుమతించ బడవని చెప్పారు అవసరమును బట్టి వాహనములను పినగాడి, వేపగుంట,గోశాల, పెందుర్తి, అడవివరం,సత్తరువు జంక్షన్ ఆనందపురం, వాసపువానిపాలెం,టాస్క్ ఫోర్సు పోలీస్ స్టేషన్,టి.టి.డి కళ్యాణ మండపం,ఎం.వి.పి. డబల్ రోడ్డు,తాటిచెట్లపాలెం,

ఎన్.ఏ.డి.,షీలానగర్, 100 ఫీట్ రోడ్డు,లంకెలపాలెం జంక్షన్ ల వద్ద ట్రాఫిక్ మళ్ళింపులు వుంటాయని పోలీసులు తెలిపారు. భక్తుల రద్దీ దృష్ట్యా దర్శనము నకు వచ్చు వాహనదారులు గోపాలపట్నం వైపు కాకుండా హనుమంతవాక వైపు రావలసినదిగా విజ్ఞప్తి చేశారు.భక్తులు తమ పాదయాత్రను సింహాచలం తొలిపావంచ వద్ద ప్రారంబించి అడవివరం జంక్షన్ మీదుగా, రెసిడెన్షియల్ స్కూల్, పైనాపిల్ కాలని,సెంట్రల్ జైల్ ,ముడసర్లోవ,చినగదిలి,యల్.వి.ప్రసాద్ ఐ హాస్పిటల్, హనుమంతువాక జంక్షన్ , విశాలాక్షినగర్, జోడుగుళ్లపాలెం,అప్పుఘర్ , ఎమ్.వి.పి.కాలని డబల్ రోడ్డు మీదుగా వెంకోజిపాలెం,ఇసుకతోట,హెచ్.బి. కాలని, సీతమ్మధార,అల్లురిసితారామరాజు విగ్రహం, బాలయ్యశాస్త్రి లేఅవుట్, పోర్ట్ స్టేడియం, డి.యల్.బి.క్వాటర్స్, మాధవధార,మురళినగర్, ఆర్ అండ్ ఆఫీసు,ఎన్.ఎ.డి . జంక్షన్,గోపాలపట్నం పోలీస్ స్టేషన్,గోపాలపట్నం పెట్రోల్ బంక్,ప్రహ్లాదపురం మరియు శ్రీనివాసనగర్,గోశాల మీదుగా తిరిగి శ్రీ స్వామి వారిని కొండదిగువ తొలిపావంచ వద్దకు చేరుకోవాలని పేర్కొన్నారు. జాతీయ రహదారి పై వెంకోజిపాలెం హనుమంతవాక జంక్షన్ ల మధ్య మర్రిఒట్ హెూటల్ జంక్షన్ ఎన్.ఏ.డి జంక్షన్ ల మధ్య అదేవిధ+ బీచ్ రోడ్డులో జోడుగుళ్ల పాలెం, అప్పుఘర్ జంక్షన్ ల వద్ద గిరి ప్రదక్షణ కు వచ్చిన భక్తుల రద్దీ వలన ఎటువంటి వాహన రాకపోకలు సాగించడానికి అవకాశం లేనందున ప్రజలు వాహన దారులు ఇది గమనించాలని కోరారు ఈ జంక్షన్ ల గుండా రాక పోకలు జరుప కుండా ప్రత్యామ్నాయ మార్గముల గుండా వారి రాకపోకలు కొనసాగించి పోలీస్ వారికి సహకరించ వలసినదిగా మనవి చేశారు. పై నిబంధనలు గిరిప్రదక్షిణకు,దైవ దర్శనమునకు వచ్చే భక్తుల సౌకర్యార్థం,క్షేమం కొరకు నిర్దేశించబడినవని తెలిపారు.కావున ప్రజలందరూ పోలీసులకు సహకరించవలసినదిగా వచ్చే భక్తుల కు సీపీ కొరారు.

# హెల్మెట్ ధారణతో ప్రాణాపాయం నుండి రక్షణ పొందండి

**విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్**



**విజయనగరం క్రైమ్, జూలై 06, మేజర్ న్యూస్:** ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే వాహనదారులు తప్పని సరిగా హెల్మెట్ ధరించి, రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, సురక్షితంగా గమ్య స్థానాలు చేరుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ జూలై 6న పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ మాట్లాడుతూ - ద్విచక్ర వాహనాలపై సురక్షితంగా ప్రయాణం సాగించేందుకు ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. ప్రతి సంవత్సరం చాలామంది వాహనదారులు రహదారి ప్రమాదాలలో కేవలం హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడం వలన రహదారి ప్రమాదాల్లో తలకు తీవ్ర గాయాలపాలై, గోల్డెన్ అవర్స్ లో చికిత్స అందక ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వాహనాలు నడిపినపుడు ప్రతీ వాహనదారుడు విధిగా నాణ్యత కలిగిన హెల్మెట్ ధరిస్తే, ప్రమాదానికి గురైనప్పటికీ స్వల్ప గాయాలతో ప్రాణాలను రక్షించుకొనే అవకాశం ఉంటుందన్నారు. రహదారి ప్రమాదాల్లో 50శాతం వాహనదారులు హెల్మెట్ ధరించని కారణంగానే మరణిస్తున్నారన్నారు. ప్రజలు తప్పనిసరిగా రహదారి భద్రత పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రతీఒక్క ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించే విధంగా చేయాలనే సంకల్పంతో జిల్లా పోలీసుశాఖ పని చేస్తుందన్నారు. ప్రజలందరికి హెల్మ్ ధారణ పట్ల ప్రజలకు అవగాహన కల్పించి, వారిలో చైతన్యం తీసుకొచ్చేందుకు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు. ద్విచక్ర వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, హెల్మెట్ ధరించని వాహనదారులపై ఎం.వి.నిబంధనలు అతిక్రమించినట్లుగా పరిగణించి ఈ-చలానాలను విధించాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ద్విచక్ర వాహనంపై ఇంటి నుండి బయటకు వస్తే తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నిర్లక్ష్యం కారణంగా వారి కుటుంబాలు వీధిన పడకూడదన్నారు. అతివేగం ప్రమాదకరమని, వేగంకన్నా సురక్షిత ప్రయాణం ముఖ్యమని జిల్లా ఎస్పీ అన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి ప్రాణాపాయం నుండి రక్షణ పొంది, ప్రమాదాల నివారణలో పోలీసుశాఖకు సహకరించాల్సిందిగా ప్రజలను జిల్లా ఎస్పీ వకల్ జిందల్ కోరారు.




## దేశంలో హరిత విప్లవానికి బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి

### డిసిసి అధ్యక్షుడు మీసాల సుబ్బన్న



**నర్సీపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** దేశంలో హరిత విప్లవానికి , ఆధునిక వ్యవసాయానికి భారత మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ విశేష కృషి చేశారని అనకాపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మీసాల సుబ్బన్న అన్నారు. నర్సీపట్నం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నంగిన వెంకటరమణ ఆధ్వర్యంలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సుబ్బన్న పాల్గొన్నారు. జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుబ్బన్న మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త, బహుముఖ ప్రజ్ఞాశీలి, రాజకీయవేత్త కూడా ఆయన స్వర్గీయ బాబు జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో సుమారు 40 ఏళ్ల పాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాక, ఉప ప్రధానిగా కూడా పదవిని చేపట్టారన్నారు. అంటరాని వారికి సమానత్వం కోసం ఒక సంస్థను స్థాపించి పోరాటం చేశారన్నారు. సమ సమాజ స్థాపనకు ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఏ బి ఎల్ స్వామి, కార్యదర్శి అధికారి చిన్నబ్బాయి, సిద్ద తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర



**అనకాపల్లి ప్రతినిధి, జూలై 6, మేజర్‌న్యూస్:** జగన్నాథ స్వామి తిరుగు రథయాత్ర సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ బీమరిశెట్టి రాంకీ స్వామివారికి పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి రథ యాత్రను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం స్వామివారి ఉత్సవాన్ని ఎంత ఘనంగా నిర్వహించడానికి సహకరించిన అనకాపల్లి శాసనసభ్యులు మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ ,పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్, అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ లకు, ధన్యవాదాలు తెలిపారు .అనకాపల్లి నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ, సంతోషాలతో, జీవించాలని స్వామివారిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దాడి బుజ్జి మరియు డైరెక్టర్లు ఈవో అర్చకులు పాల్గొని స్వాగతం పలికారు, కార్పొరేషన్ చైర్మన్ మల్ల సురేంద్ర , నూకాంబిక దేవస్థానం చైర్మన్ పీలా నాగశ్రీను మరియు ఎన్టీఆర్ హాస్పిటల్ డైరెక్టర్ ఆళ్ల రామచంద్రరావు, జనసేన పార్టీ నాయకులు మంగ ఈశ్వర్, గవర కార్పొరేషన్ డైరెక్టర్ విల్లూరు హరి, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్బా రావు మృతి

### స్పీకర్ అయ్యన్న సంతాపం నేడు అంత్యక్రియలకు హాజరు



**నర్సీపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, నాతవరం మండల మాజీ టీడీపీ అధ్యక్షుడు లాలం అచ్చిరాజు (అబ్బారావు) గారు స్వర్గస్తులైన వార్త అత్యంత దిగ్భ్రాంతికరమని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు గారు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ స్థాపిత కాలం నుండి పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించిన స్వర్గీయ అబ్బారావు గారు పార్టీకి ఆదర్శంగా నిలిచారని, ఆయన లేని లోటు తీరనిదిగా స్పీకర్ గారు అభివర్ణించారు. పార్టీలోను ఆయన మృదుస్వభావం, పట్టుదల, పార్టీ పట్ల ఉన్న నిబద్ధత, పార్టీకి చేసిన ఎనలేని సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతుందని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతునిని ప్రార్థిస్తూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు గౌ. స్పీకర్ అయ్యన్నపాత్రుడు గారు తెలిపారు.

## నేడు యధావిధిగా కలెక్టరేట్లో పి జి ఆర్ ఎస్

### : కలెక్టర్ విజయ క్రిష్ణన్



**అనకాపల్లి ప్రతినిధి, జులై 6, మేజర్‌న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికను (పి జి ఆర్ ఎస్ ) నేడు సోమవారం ఉదయం యధావిధిగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని సోమవారం ఉదయం కలెక్టరేట్ తో పాటు అన్ని మండల, డివిజన్, మునిసిపల్ కార్యాలయాల్లోనూ ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఎవరైనా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్ )కు అనివార్య కారణాలు వలన రాలేనివారు తమ అర్జీలను ఆన్ లైన్ ద్వారా వెబ్సైట్ meekosam.ap.gov.inలో నమోదు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్లు ఆమె పేర్కొన్నారు. అర్జీదారుల అర్జీల పరిష్కార స్థితి సమాచారం కోసం 1100 కు ఫోన్ చేసి తెలుసుకోవచ్చన్నారు. కావున అర్జీదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటన తెలిపారు.

## శ్రీ గురప్ప అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



**అచ్చుతాపురం, జులై 6, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం మండలం మల్లవరం గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ. గుర్రప్ప అమ్మవారి.దర్శించుకుని ఎలమంచిలి నియోజకవర్గం..ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు ఉత్తరాంధ్ర వ్యవహారాలు జనసేన పార్టీ సతీష్ కుమార్ గుర్రప్ప తల్లి గుడి నిర్మాణం కొరకు. ఐదు లక్షల రూపాయలు గవర్నమెంట్ నిధులతో మంజురూ చేయడం జరిగినది ఆలయ కమిటీ వారు ఆహ్వానించి..దర్శించుకుని వేద పండితులతో ఆశీర్వాదం స్వీకరించిన అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మల్లవరం పంచాయతీ గ్రామ సర్పంచ్ గారు పిన్నమ్మరాజు వాసు గారు ఆధ్వర్యంలో నిర్వాసించడం జరిగినది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన వారు జగన్నాథపురం సర్పంచ్ కరెడ్ల ప్రకాష్ ద్వారపురెడ్డి బాబ్జి. చిన్ని శ్రీనివాసరావు. పిన్నమ్మ రాజు లక్ష్మి ప్రసాద్ .గ్రామ ప్రజలు యువకులు పెద్దలు కూటమ నాయకులు తదిరులు పాల్గొన్నారు.

## నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన

### - రైతులందరూ పాల్గొనాలని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఆహ్వానం



**నర్సీపట్నం, జులై 6, మేజర్‌న్యూస్:** మేజర్ న్యూస్‌బీ రైతుల వ్యవసాయ అభివృద్ధికి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన ప్రయత్నాలలో భాగంగా, నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో జూలై 11న (శుక్రవారం) ఉదయం 10 గంటలకు ఆధునిక వ్యవసాయ పరికరాల ప్రదర్శన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తెలిపారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ ప్రదర్శనలో రైతులకు అవసరమైన ఆధునిక పరికరాలు, యంత్రాల వివరణతోపాటు, వాటి వినియోగం, ప్రయోజనాల గురించి సమాచారం అందించనున్నామన్నారు. రైతులు వాటిని ప్రత్యక్షంగా పరిశీలించి, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీతో కొనుగోలు చేసుకునే అవకాశాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాలతో పాటు, సమీపంలోని రోలుగుంట, కసింకోట, కొత్తకోట మండలాల రైతులు కూడా హాజరై యంత్రపరికరాల వినియోగాన్ని నేర్చుకోవాలని స్పీకర్ సూచించారు. ఆధునిక యంత్రాలతో వ్యవసాయంలో తక్కువ సమయంలో ఎక్కువ పని చేయడం సాధ్యమవుతుందని, ఇది రైతుల మానవ శ్రమను ఆదా చేస్తుందని, దిగుబడి పెరుగుదలకు దోహదపడుతుందని వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలని, పెద్ద సంఖ్యలో హాజరై ఈ ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు.

## రైల్వే బ్రిడ్జి వద్ద రహదారి శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలి



**నెల్లిమర్ల, జూలై 6, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధి ఏడో వార్డు రైల్వే ఓవర్ బ్రిడ్జి వద్ద రోడ్డు శాశ్వత ప్రాతిపదికన రహదారి మరమ్మత్తు చేపట్టాలని కౌన్సిలర్, బిజెపి మండల అధ్యక్షులు మైపాడ ప్రసాద్ కోరారు. గత పది రోజులుగా కురుస్తున్న వర్షాలకు ఆ రహదారి అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో నెల్లిమర్ల – రణస్థలం రహదారిలో రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు అవస్థలు పడుతున్నారు. ఈ సమస్యను గ్రహించిన మైపాడ ప్రసాద్ జెసిపి ఏర్పాటు చేసి రహదారిపై నిలిచిపోయిన నీటిని ఆదివారం మళ్లించారు. అలాగే తాత్కాలికంగా వాహనాలు రాకపోకలకు ఇబ్బంది లేకుండా రహదారిని చదును చేశారు. రైల్వే బ్రిడ్జి కింద రహదారిపై గత కొన్నేళ్లుగా నీరు నిల్వ ఉండి వాహన రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారని ఆయన చెప్పారు. గతంలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు రహదారి బాగు చేసినా వర్షానికి వచ్చిన నీరు మళ్లించలేదన్నారు. రహదారిని శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తు చేయాలని కమిషనర్ తారక్ నాథ్ కి ఫిర్యాదు చేశామన్నారు. త్వరలో రహదారి శాశ్వత ప్రాతిపదికన మరమ్మత్తు చేస్తామని కమిషనర్ హామీ ఇచ్చారన్నారు.

## పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు



**బాడంగి, జూలై 6, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం పార్టీలకతీతంగా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను అందిస్తుందని మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు రాష్ట్రంలో చేపడుతున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే బేబీ నాయన బుడా చైర్మన్ తెంటు లక్ష్ము నాయుడు సూచన మేరకు త్రినాధ నాయుడు ఆధ్వర్యంలో మండలంలోని అల్లు పాల్తేరు గ్రామంలో ఆదివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం ను నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన టిడిపి కార్యకర్తలు అభిమానులతో కలిసి ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసి ఏడాది కాలంలో టిడిపి ప్రభుత్వం చేసిన సంక్షేమ పథకాలు ఇంటింటికి ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, పింఛన్లు పెంపు, ఆగస్టు నుండి మహిళలకు ఉచిత బస్సు తదితర సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలును ప్రజల కు వివరించారు

## కార్పొరేట్ సంస్థలతో కులవృత్తులు కనుమరుగు

**చీపురుపల్లి జూలై 6 మేజర్ న్యూస్:** వ్యాపార రంగంలో కార్పొరేట్ సంస్థలు రావడంతో తమ కులవృత్తి కనుమరుగైపోతుందని విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కిల్లంపల్లి ఆచారి అన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం చీపురుపల్లి కమిటీ నూతన సభ్యులతో ఆయన ఆదివారం ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘంలో ఉన్న పేదవారిని గుర్తించి వారిని అన్నివిధాల సంఘం సభ్యులు ఆదుకునే విధంగా కృషి చెయ్యాలని కోరారు. అలాగే ప్రభుత్వం కూడా తమ కులవృత్తి అంతరించి పోకుండా సహకరించాలని కోరారు. అనంతరం నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చక్రధర్, సర్వసిద్ది భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.




## ఎరుకల పాకలలో ఘనంగా ఏకలవ్య జయంతి



**బాడంగి, జూలై 6, మేజర్ న్యూస్:** ఉమ్మడి విజయనగరం ఎపి ఎరుకల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ జనరల్ సెక్రటరీ గజరాయిని వలస ఎంపిటిసి పాలవలస గౌరు లక్ష్మీపురం గ్రామపంచాయతీ సర్పంచ్ పాలవలస పార్వతి ఆధ్వర్యంలో ఎరుకుల పాకలు గ్రామంలో ఆదివారం ఘనంగా ఎకలవ్య మహారాజు జయంతిని నిర్వహించారు ముందుగా వారు జ్యోతిని వెలిగించి ఏకలవ్యుని విగ్రహమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కేక్ కట్ చేసి స్వీట్స్ ను అందరికీ పంచి పెట్టారు ఎరుకల జాతికి చెందిన మహానుభావుడు అయిన ఎకలవ్యుడి సేవలు, త్యాగం, ధైర్యం, గురువు పట్ల నిబద్ధత మరియు వినయాన్ని గౌరు కొనియాడారు ప్రతి ఒక్కరూ ముఖ్యంగా యువత విద్యార్థులు ఏకలవ్యని ఆదర్శంగా తీసుకోవడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చునని ఆయన అన్నారు ఇది సామూహిక చైతన్యానికి దారి తీసే పర్వదినమని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో వారితోపాటు మూడు మండలాలకు చెందిన గ్రామాలైన రాయివలస, ఉత్తరావల్లి, కూనాయివలస, బొబ్బిలి,తారాపురం కొట్టక్కి తదితర గ్రామాల నుంచి పెద్ద ఎత్తున ఎరుకులకులస్తులు హాజరయ్యారు

## బొత్స విమర్శలు హాస్యాస్పదం:కిమిడి



**చీపురుపల్లి జూలై 6 మేజర్ న్యూస్:** మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ కూటమి ప్రభుత్వం పై చేస్తున్న విమర్శలు హాస్యాస్పదంగా ఉన్నాయని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున అన్నారు. స్థానిక నివాసంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల హామీలు అమలు చేయడం లేదని బొత్స అనడం సిగ్గుచేటని, అవగాహనలేని మాటలని ఆయన ఎద్దేవా చేశారు. వైసీపీ నాయకులు గ్రామాలేల్లోకి వెళ్తే అక్కడి ప్రజలే నిజాలేమిటో చెబుతారని సూచించారు. తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థుల తల్లులందరి బ్యాంకు ఖాతాలలో సొమ్ము జమ చేయడం జరిగిందని, ఎంతమంది పిల్లలు ఉంటే అంత మందికీ వస్తున్నాయని తెలిపారు. దీపం 2 పథకం ద్వారా ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు వస్తున్నాయని, వాటికి సంబంధించిన డబ్బులు మహిళల బ్యాంకు ఖాతాల్లోనే నేరుగా జమ చేస్తున్నట్లు చెబుతారని వివరించారు. రైతుల వద్దకు వెళ్లండి టీడీపీ అధికారంలోకి రాగానే ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేసి వారి ఆస్తులకు రక్షణ కల్పించిన విషయాన్ని ఆనందంగా చెబుతారని అన్నారు. పట్టణాల్లోకి వెళ్తే వైసీపీ హయాంలో ఆగిపోయిన అన్నా క్యాంటీన్లను కూటమి ప్రభుత్వం రాగానే ప్రారంభించి రూ.5 కే పేదవాడి కడుపు నింపుతున్నారని సంతోషంగా చెబుతారన్నారు. గత ఐదేళ్లు ప్రజల మధ్య తిరగలేక వైసీపీ అధినేత పరదాలు కట్టుకుని తిరిగారని గుర్తు చేశారు. తాము ఏడాదికే ఇచ్చిన హామీలు అమలు చేసి ధైర్యంగా ఇంటింటికీ వెళుతున్నామని చెప్పారు. ఎక్కడికి వెళ్లినా ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలనలో తాము ఎలా భయభ్రాంతులకు గురయ్యామో, ఏ విధంగా నష్టపోయామో ప్రజలు చెబుతున్నారని తెలిపారు. వైకాపా వారు చేసిందేమీ లేక ఏదో నెపంతో మళ్లీ ప్రజల వద్దకు వెళ్లి మోసగించాలని చూస్తున్నారని విమర్శించారు. మీరు విమర్శలు చేసుకుంటూ వెళ్లండి. మేము అభివృద్ధి చేసుకుంటూ వెళ్తాం అంటూ విమర్శలు చేశారు. వైసీపీ నాయకులే తమ పార్టీకి ప్రచార సాధకులు, ప్రజల వద్దకు వెళ్తే వారే తగు రీతిలో వైసీపీ నేతలకు బదులిస్తారని నాగార్జున అన్నారు.

## పిఎంజెజెబివై, పిఎంఎస్‌బివై ద్వారా బీమా రక్షణ

### జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్



**విజయనగరం కలెక్టరేట్, జూలై 06, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన పథకాల ద్వారా ప్రతీఒక్కరూ జీవిత బీమా పొందాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోరారు. అతి తక్కువ ప్రీమియంతోనే ఎక్కువ రక్షణ పొందవచ్చునని ఆయన సూచించారు. ఈ పథకాలకు సంబంధించిన వివరాలను ఒక ప్రకటనలో కలెక్టర్ తెలిపారు. ప్రతీఒక్కరికీ అవగాహన కల్పించడం ద్వారా వీలైనంత ఎక్కువమందికి బీమా సదుపాయం కల్పించేందుకు కృషి చేయాలని జిల్లా లీడ్‌బ్యాంకును, వివిధ బ్యాంకు శాఖలను, ప్రభుత్వ శాఖలను కలెక్టర్ ఆదేశించారు. దీనిపై సచివాలయ స్థాయిలో అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలని చెప్పారు. సామాన్య కుటుంబాలకు నామమాత్రపు ప్రీమియంతోనే ఈ బీమా పథకాలు ఎంతో ప్రయోజనం చేకూరుస్తాయని ప్రకటనలో తెలిపారు. అలేగా వృద్యాప్యంలో పింఛన్ పొందేందుకు అటల్ పెన్షన్ యోజన పథకం అందుబాటులో ఉందని వివరించారు. అలాగే ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన క్రింద కనీస నిల్వతో బ్యాంకులో ఖాతాను తెరవడం ద్వారా బీమాతోపాటు వివిధ ప్రయోజనాలను పొందే అవకాశం ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జనసురక్ష పథకాల ద్వారా భద్రత లేని లక్షలాదిమంది పౌరులకు రక్షణ కల్పించడం జరుగుతోందని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హత ఉన్నవారంతా ఈ పథకాలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అంబేద్కర్ పిలుపునిచ్చారు.

**ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన (పిఎంఎస్‌బివై):** ఈ పథకం క్రింద రక్షణ పొందడానికి సంవత్సరానికి కేవలం రూ.20 చెల్లించాలి. వయసు 18-70 ఏళ్ల మధ్య ఉన్నభారతీయ పౌరులు ఎవరైనా ఈ పథకం క్రింద బీమా పొందవచ్చు. బీమా పొందినవారు మరణించినా, శాశ్వతంగా పూర్తి అంగవైకల్యం సంభవించినా రూ.2లక్షలు, పాక్షిక అంగవైకల్యం పొందిన పక్షంలో రూ.లక్ష పరిహారాన్ని పొందవచ్చు.

**ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పిఎంజెజెబివై):** ఈ పథకం క్రింద బీమా పొందడానికి ఏడాదికి రూ.436 చెల్లించాలి. వయసు 18-50 ఏళ్ళ మధ్య ఉన్న భారతీయ పౌరులు ఎవరైనా ఈ బీమా పొందవచ్చు. ఈ బీమా రక్షణ పొందినవారు ప్రమాదవశాత్తూ లేదా సాధారణ మరణం సంభవించినా పరిహారం క్రింద రూ.2లక్షలు లభిస్తుంది.

**అటల్ పెన్షన్ యోజన (ఏపివై) :** సామాన్య పౌరులు సైతం 60 సంవత్సరాల వయస్సు తరువాత నెలకు రూ.1000 నుంచి రూ.5,000 వరకు పింఛన్ పొందే అవకాశాన్ని ఈ పథకం కల్పిస్తోంది. చందాదారుడు మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి సైతం అదే మొత్తం పింఛన్ క్రింద అందుతుంది. ఒకవేళ ఇద్దరూ మరణించిన పక్షంలో వారి నామినీకి 60 సంవత్సరాల వయసు వరకు సేకరించిన పెన్షన్ అందుకుంటారు. వయసు 18-40 ఏళ్ల మధ్యనున్న భారతీయ పౌరులు ఈ పథకంలో చేరవచ్చు.

## బిజెపి ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం



**బొబ్బిలి, జూలై 6: మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో స్వామినాయుడు సమక్షంలో బొబ్బిలి నియోజకవర్గం లో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా కార్యకర్తలు వారికి ఘన నివాళి అర్పించి. తదనంతరం ఆదివారం కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరిగింది. పార్టీ ప్రస్తుత పరిస్థితులను సమీక్ష చుకుంటూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి కార్యచరణ మరియు సంస్థాగత విషయాలు పై చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఉప్పలపాటి రాజేష్ వర్మ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ రామారావు మండల అధ్యక్షులు నీలమచౌదరి, సాయికుమార్, శ్రీనివాసరావు, లక్ష్మీ మరియు పూర్వ ప్రస్తుత నాయకులు, కార్యకర్తలు మిక్కిలి సంఖ్యలో పాల్గొన్నారు.




## దారుణంగా హత్యకు గురైన యువకుడు

### - పోలీసుల అదుపులో నిందితుడు



**కొత్తూరు, జులై 6, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం వసప లో లుకలాపు మిన్నారావు (19) ఏళ్ల యువకుడు దారుణంగా హత్యకు గురయ్యాడు. ఈ సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకొందని గ్రామస్తులు చెబుతున్నారు. మలగాన శంకరరావు దేవాలయం సమీపంలో పాస్ట్ ఫుడ్ సెంటర్ నడుపుతున్నారు. మృతుడు అప్పుడప్పుడు పాస్ట్ ఫుడ్ సెంటర్ కు వెళ్తుండేవాడు. పాస్ట్ ఫుడ్ సెంటర్ లో మృతుడు లావాదేవీలు నడుపుతుండేవాడు. ఐతే బాకీ సొమ్ము కోసం ఇద్దరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకోందని తెలిసింది. ఇద్దరి మధ్య గొడవ చివరికి దాడివరకు దారి తీసినట్లు తెలిసింది. పాస్ట్ పుడ్ సెంటర్ నడుపుతున్న శంకరరావు బలంగా మిన్నారావు తలపై కొట్టడం తో చనిపోయినట్లు గ్రామస్తులు వాదన.పాస్ట్ పుడ్ సెంటర్ నుండి రోడ్ ప్రక్కకు వేసినట్లు, సంఘటనా ప్రదేశం బట్టి తెలుస్తోంది. మృతుడు మిన్నారవు తండ్రి బుడ్డు జరిగిన సంఘటన పై పోలీసులకు ఇచ్చిన పిర్యాదుపై సబ్ ఇన్స్పెక్టర్ యం డి అహమ్మద్ అలీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. శవ పంచనామా అనంతరం పోస్ట్ మార్టమ్ కోసం పోలీసులు తరలించారు. నిందితుడు తమ అదుపు లో లేదని త్వరలో పట్టుకొంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతాడ ప్రసాదరావు తెలిపారు. ఇది ఇలా ఉండగా నిందితుడు మలగాన శంకరరావు నేరం అంగీకరించినట్లు తెలిసింది. సంఘటన జరిగిన తరువాత నిందితుణ్ణి పోలీసులు అదుపులోనికి తీసుకొన్నట్లు గ్రామస్తులు చెబుతున్నారు.

## జనోటిక్ వ్యాధులపై అవగాహన ఉండాలి



**కోటబొమ్మాళి, జూలై 6, మేజర్‌న్యూస్:** ఆదివారం ప్రపంచ సంక్రమిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా కోటబొమ్మాలి ప్రాంతీయ పశువుల ఆసుపత్రి వద్ద కుక్కలు వంటి పెంపుడు జంతువులకు ఉచితంగా యాంటీ రేబీస్ టీకాలు(అనగా పిచ్చి కుక్క కాటు వ్యాధి నివారణ టీకాలు) సహాయ సంచాలకులు డా. మందా లోకనాదము అధ్యక్షతన కురుడు పశు వైద్యాధికారి లఖినేని కిరణ్ కుమార్ వేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోటబొమ్మాళి మండలమునకు 4000 యాంటీ రేబీస్ టీకా డోసులు వచ్చి ఉన్నాయి. ఆదివారం 76 రాబిస్ టీకాలు కుక్కలకు వేయడం జరిగిందని తెలిపారు. ఈ డోసులు ఈ ఒక్కరోజునే కాకుండా తరువాత రోజులలో కూడా కుక్కకాటు వ్యాధి నివారణ మరియు చికిత్సలో భాగంగా ఉచితంగా వేయబడును అని తెలిపారు. అలాగే పెంపుడు జంతువుల వల్ల వచ్చే వ్యాధులను వాటి నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. కావున అందరూ ఈ కార్యక్రమమును సద్వినియోగం చేసుకొని, పెంపుడు జంతువులకు రాబిస్ టీకాలు వేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిది బోయిన రమేష్ గారు, వెలమల కామేశ్వరరావు, వెలమల విజయలక్ష్మి, లాడి శ్రీను, కర్రి అప్పారావు, సింహాద్రమ్మ, పంచాయతీ జూనియర్ అసిస్టెంట్ చింతాడ శ్రీనివాసరావు మొదలగు వారు, ఇతర ప్రముఖ ప్రజాప్రతినిదులు పాల్గొన్నారు.

## అందరి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

### : ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణం బూత్ నెంబర్ 136 పరిధిలో గల భవానిపురం,నేతాజీవీధిలో నిర్వహించిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి నియోజకవర్గ సమన్వయ కర్త బగ్గు అర్చన, ఈ సందర్భంగా ఏడాది పాలనలో ప్రజల సంతృప్తి స్థాయిని తెలుసుకునేందుకు ఎమ్మెల్యే ఇంటింటా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. కూటమి ఏడాది పాలన ప్రజానురంజికముగా కొనసాగిందని, రాబోయే నాలుగేళ్ల ప్రజలకు సుస్థిర అభివృద్ధి, సంక్షేమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అందిస్తారని, ప్రజా ప్రభుత్వానికి ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు, క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, యూనిట్ ఇంచార్జ్ ఊర్ణ వెంకటేశ్వరావు ,మాజీ ఎంపీటీసీ నేతింటి భారతి విశ్వేశ్వర్ రావు బూత్ ఇంచార్జ్ నేతింటి చంద్రరావు, బోయిన సతీష్, కేల చిరంజీవిరావు, జామి వెంకట్రావు కూటమి పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## హామీలు నెరవేరుస్తున్న కూటమి ప్రభుత్వం

### : సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్



**పలాస, జూలై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రతీ ఒక్కటీ నెరవేరుస్తుందని తెలుగుదేశంపార్టీ నాయకులు,సీనియర్ కౌన్సిలర్ దువ్వాడ శ్రీకాంత్ అన్నారు.కూటమి ప్రభుత్వ పాలన ఏడాది పూర్తయిన సందర్భంగా సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆదివారం పార్టీ శ్రేణులతో కలిసి తిలక్ నగర్ 11 మరియు 12 ప్రాంతాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలను దేశంలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు గమనిస్తున్నారని అన్నారు. ప్రజా సంక్షేమం కొరకు అహర్నిశలు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు కృతజ్ఞతలు తెలిపారు.రాబోయే రోజుల్లో రాష్ట్రం అభివృద్ధి దిశగా నడుస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొత్త సత్యం,డొక్కరి రాజారావు,పిన్నింటి కాళీ,తాళాసు కాంతారావు,శ్రీను,తంగుడు రాము,ఖగి,అర్జునుడు,రాణా భారతి,రవి,తిలక్ నగర్ పెద్దలు,మహిళలు పాల్గొన్నారు.

## దాసన్నకు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు

### : మేజర్ పంచాయతీ బుర్లి శంకర్



**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్ జన్మదిన సందర్భంగా ముందస్తు జన్మదిన వేడుకలు నిర్వహించారు. మబగాం క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శుభాకాంక్షలు తెలిపిన నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి పతివాడ గిరీశ్వరరావు , ఎంపిటిసి నాగవంశం శ్రీనివాస్ , వార్డు సభ్యులు అందవరపు పాపారావు , పిన్నింటి రాము ,కాకర్ల వీరేష్ , సిరిపురం నర్సింగ్ ,కుప్పిలి రామ్ కుమార్ ,అశోక్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం నాడు దాసన్న అందుబాటులో ఉండకపోవడంతో ముందస్తు జన్మదిన వేడుకలను ఆదివారమే నిర్వహించారు.

### శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని

## కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** అసాంఘిక కార్యకలాపాలు అరికట్టే దిశగా శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్ పోలీసులు వారి పరిధిలోని కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు.నేర నియంత్రణ మరియు అసాంఘిక , చట్ట వ్యతిరేక కార్యకలాపాలు అరికట్టే చర్యలు లో భాగంగా ఆదివారం ఉదయం జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డీ ఆదేశాలు మేరకు శ్రీకాకుళం 1వ పట్టణ పోలీసు స్టేషన్ ఎస్సై హరికృష్ణ వారి సిబ్బంది పట్టణ పరిధిలో శ్రీకాకుళం పట్టణంలో రాజీవ్ గృహ కాలనీ లోని ఆదివారం తెల్లవారుజామున కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి ఇళ్ళలో, ఫాన్ షాప్స్, దుకాణాలు, విస్తృతంగా పోలీసులు తనిఖీలు చేశారు.ఈ క్రమంలో గంజాయి, మద్యం, నాటు సారా నిషేధిత పదార్థాలు, అక్రమ నిల్వలు పై సోదాలు చేసి,అపరిచిత, అనుమానిత వ్యక్తులను గుర్తించేందుకు ఆకస్మిక తనిఖీలను చేపట్టి, అణువణువు క్షుణ్ణంగా పరిశీలించారు.అనుమానిత వ్యక్తులను విచారించి, పాత నేరస్థులు ఇళ్లలో తనిఖీలు నిర్వహించారు. ఇందులో భాగంగా అనధికార,సరైన వాహన పత్రాలు లేని 5 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకోవడం జరిగింది అని ఎస్సై హరికృష్ణ తెలిపారు.

## దాసన్న శుభాకాంక్షలు తెలియజేసిన వైసిపి నియోజకవర్గ యూత్ విభాగం..

**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మాజీ ఉప ముఖ్యమంత్రి జిల్లా వైకాపా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్ ముందస్తు పుట్టినరోజు వేడుకల సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ యువత అధ్యక్షులు దండి జయప్రకాష్, మండల యువజన అధ్యక్షులు, బుద్దల రాజశేఖర్ జిల్లా కార్యదర్శి పాగోటి గోవిందరావు,వైస్ ప్రెసిడెంట్ తోట భార్గవ్, మండల యువత కార్యదర్శి పొట్నూరు పృధ్వి, మండల యువత కార్యదర్శి కనపల అరవింద్ యూత్ యువజన విభాగం సభ్యులు..



# రాష్ట్ర ప్రజల విశాల ప్రయోజనాలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా




**గాజువాక, జూలై 6, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని తూచా తప్పకుండా అమలుపరుస్తామని, రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తల్లికి వందనము, పెన్షన్లు పెంపు, ఉచితంగా మూడు సిలిండర్లు, అన్నా క్యాంటీన్లు, చెత్త పన్ను రద్దు వంటి అనేక కార్యక్రమాలు చేపట్టామని గాజువాక ఎమ్మెల్యే, టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. ఏడాది కాలంలో రాష్ట్రంలో ప్రజా రంజకమైన పరిపాలన అందించామని భవిష్యత్తులో నవ్యాంధ్రప్రదేశ్ ను స్వర్ణాంధ్రప్రదేశ్ వైపు తీసుకెళ్తామని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సుపరిపాలన తొలి అడుగు అనే కార్యక్రమాన్ని ఆదివారం 74 వ వార్డు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు వివరించి ప్రతిపక్షాలు చేస్తున్న దుర్మార్గమైన కుట్రలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు మోడీ సహకారంతో చంద్రబాబునాయుడు మరియు పవన్ కళ్యాణ్ చొరవతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సుమారు 15 వేల కోట్ల రూపాయలు ప్రత్యేక ప్యాకేజీని తీసుకొచ్చామని అన్నారు. కార్మికులు, నిర్వాసితుల ప్రయోజనాలు కాపాడటమే తన జీవిత లక్ష్యం అన్నారు. గాజువాక భూ సమస్యకు మరొకసారి 45 జీవో ద్వారా శాశ్వతంగా పరిష్కరిస్తామని అన్నారు. అగనంపూడి వద్ద టోల్ గేట్ తొలగించి తన హామీ నిలబెట్టు కున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసా దుల శ్రీనివాస్, నియోజవర్గం మన టిడిపి యాప్ సమన్వయ కర్త పల్లా రమణ, 74 వారు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వియ్యపు కొండబాబు, 74 క్లస్టర్ ఇంచార్జ్ దువ్వి శ్రీను, మాజీ టిడిపి అధ్యక్షులు జాజుల గంగరాజు, మొల్లి చిన్నోడు, కోనరాజు, కరజాడ రామకృష్ణ, కోన రమణ తదితరులు పాల్గొన్నారు.

## యారాడ రోడ్‌లో
# అక్రమ మద్యం స్వాధీనం



**మల్కాపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** మల్కాపురం పోలీసులు యారాడ రోడ్ లో 55 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. విశాఖ సిటీ పోలీస్ కమీషనర్ డా. శంఖబ్రత బాగ్చి ఆదేశాలతో ఖచ్చితమైన సమాచారం మేరకు ఆదివారం ఉదయం 7 గంటలకు మల్కాపురం పోలీసులు మల్కాపురం ఏరియాలోని యారాడ రోడ్ లో వెహికల్ చెకింగ్ చేస్తున్నారు. ఆ సమయంలో బాయన ఈశ్వరరావు అను వ్యక్తి తన యొక్క వాహనం AP 31 CL 6454 అను నెంబర్ గల పల్సర్ వాహనంపై 55 మద్యం బాటిల్స్ ను అక్రమంగా రవాణా చేస్తుండగా పట్టుకున్నారు. అతనిని, మద్యం బాటిల్స్ మరియు వాహనం తో సహా అదుపులోకి తీసుకున్నారు. మల్కాపురం శాంతి భద్రతల సిఐ గొలగాని అప్పారావు ఆధ్వర్యంలో ఎస్సై శ్రీను కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 87వ వార్డ్‌లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం

## ముఖ్య అతిథిగా బోండా జగన్నాథం (జగన్)



**గాజువాక, జూలై 6, మేజర్‌న్యూస్:** గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వార్డ్ తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం పై ఆదివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి, స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం (జగన్) ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నియోజకవర్గ పరిశీలకులు చౌదరి , టెక్నికల్ ఇంచార్జ్ పల్లా రమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులను మరియు ఇచ్చిన సంక్షేమ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్లే మంచి కార్యక్రమం సుపరిపాలనలో తొలి అడుగు అన్నారు. ప్రతి ఒక్క బూత్ కన్వీనర్ మరియు కో కన్వీనర్ లు నేరుగా ప్రజల్ని కలిసి వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు ఎస్ ఎస్ విజయరామరాజు, హాస్పిటల్ మాజీ కమిటీ చైర్మన్ రాజన్ రాజ్, సీనియర్ నాయకులు వర్రే రాంబాబు,ప్రగడ దానయ్య,పావడ రమణమూర్తి, సూరిశెట్టి పెంటరావు, జీవీ రమణ, డి. పోలయ్య,కనక సత్యం,బొట్టా ప్రకాష్, గండేపల్లి రాము, శిరసపల్లి అప్పలరాజు, భాగ్య లక్ష్మి, కణితి నాగేశ్వరావు, డీవీ. సూరి బాబు,పోతల కృష్ణ, కర్రి కృష్ణ,బోండా శ్రీను,సారిపల్లి కిరణ్, మజ్జి పద్మ, దేవి,చక్రవర్తి,బొట్టా రవి, కర్రి నరసింహ రాజు, సాయి వర్మ, సురేష్,దేవిశ్రీ గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు





**గాజువాక, జూలై 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ 65 వ వార్డు గరుడాద్రి కొండపై వెలసిన శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు అత్యంత వైభవంగా ఆదివారం నిర్వహించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల, ఆలయ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో తొలి ఏకాదశి పూజా కార్యక్రమాలు వేద పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు చేతుల మీదుగా జరిగాయి. ఈ సందర్భంగా వేద పండితులు అంగరంగ వైభవంగా తులసి పూజ, అభిషేకములు నిర్వహించారు. అతిథులు మాట్లాడుతూ తొలి ఏకాదశి అనగా స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం. ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వాంబే కాలనీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం. వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్టతోతో పూజ చేసి ఏడు ప్రదక్షిణలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కుక్కలకు రేబిస్ వ్యాధి టీకాలకు స్పందన



**ఆరిలోవ, జూలై 6, మేజర్‌న్యూస్:** జనోసిస్ డే సందర్భంగా ఆదివారం పశువైద్యశాల చినగదిలి నందు ఉచితంగా రేబిస్ వ్యాధి నివారణ టీకాలకు స్పందన లభించింది. 523 కుక్కలను రేబిస్ రాకుండా నివారణ టీకాలు ఉచితంగా వేయడం జరిగింది . జంతువులు నుంచి మనుషులకు వ్యాపించి వ్యాధుల గురించి కుక్కలను పెంచి యజమామలకు - అవగాహన కల్పించారు . ఉచితంగా మందులు పంపిణీ చేశారు. పశు సంవర్ధశాఖ సంయుక్త సంచాలకుడు, డాక్టర్. ఎన్ మాట్లాడుతూ కుక్కలలో వచ్చే రబిస్ వ్యాధి గురించి వాటి లక్షణాలు గురించి వివరించి పతి కుక్కకి వాక్సినేషన్ తప్పనిసరిగా వేయించుకోవాలని చెప్పారు . ప్రతి సంవత్సరం " రేబిస్" వాక్సినే" వేయించుకోవాలని కోరారు. పశు సంవర్ధశాఖ, డాక్టర్ ఎన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ పిచ్చికుక్క కాటుకు గుర్తివప్పుడు క్రింది ప్రథమ చికిత్స, చిట్కాలు, అత్యవసర గురించి వివరించారు. పశు వైద్యశాల, చినగదిలి ముట్టాడుము పెంపుడు కుక్కలను గెలివ్ టీకాలను ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వేయించాలని సూచించారు. ఈ వ్యాష్టమంత పరువైళ్ళు సిబ్బంది పాల్గోన్నారు.

# తాగునీటి బోరు వద్ద అక్రమ తవ్వకంపై ఫిర్యాదు



**పద్మనాభం, జూలై 6, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం పాతకొవ్వాడ గ్రామంలో గ్రామ కంఠం సర్వే నెంబర్ 97 లో రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు అభివృద్ధి నిధులతో డ్రిల్లింగ్ చేసిన త్రాగునీటి బోరు వద్ద అక్రమ తవ్వకాలు చేసారు. గతంలో పద్మనాభం సి ఐ శ్రీధర్ తవ్వకాలు చేపట్టవద్దని చెప్పినప్పటికీ కొంతమంది వ్యక్తులు అక్రమ తవ్వకాలు చేపట్టి, ప్రభుత్వ అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని స్థానిక మహిళ తమటపు నాగమణి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన త్రాగునీటి బోరు ప్రజలందరికీ ఉపయోగపడేందుకు డ్రిల్లింగ్ చేశారని ,బోరు ప్రాంతంలో ఎందుకు గ్రావెల్, మట్టి తొలగిస్తున్నారని ప్రజల హక్కుల్లో భాగంగా సంఘటన స్థలం వద్ద అడ్డుకోవడానికి తాను ప్రయత్నించడంతో తన పై దుర్భాషలాడి దౌర్జన్యంగా,అక్రమంగా తవ్వకాలు చేశారని ఫిర్యాదు చేశారు. సిరికి త్రిమూర్తులు,తొత్తడి వెంకునాయుడు,బండారు అప్పల సత్యం కొంతమంది వ్యక్తులను పోగేసుకుని వచ్చి ఈ అక్రమ దౌర్జన్య సంఘటనకు పాల్పడినట్టు నాగమణి తెలిపారు. ఇదే తాగునీటి బోరుకు గతంలో ఫ్లాట్ ఫారం నిర్మించేందుకు కాంట్రాక్ట్ సిబ్బంది పనులు చేస్తున్న సమయంలో వారు అడ్డగించగా ఫిర్యాదు చేయడం జరిగిందని,రెవెన్యూ శాఖ వారు సర్వే చేసి అప్పగించే వరకు బోరు వద్ద ఎటువంటి అక్రమ నిర్మాణాలు చేయవద్దని పద్మనాభం సీఐ గతంలో వారికి హెచ్చరించినప్పటికీ భేఖాతర్ చేస్తూ దౌర్జన్యంగా,అక్రమ తవ్వకాలు చేసినట్లు ఆమె ఫిర్యాదు లో పేర్కొన్నారు. గతంలో కూడా సీఐ,తహసీల్దార్,ఎంపీడీవో,ఆర్డబ్ల్యూఎస్ ఏ ఈ లకు ఫిర్యాదు చేసామని,త్వరితగతిన ఈ సమస్యపై చర్యలు తీసుకొని ప్రజలకు త్రాగునీరు అందించాలని కోరారు.

## ఉద్యోగ బదిలీల్లో మండలానికి తీరని అన్యాయం.?




- పోయేవారికీ వచ్చేవారికి సగానికి సగం కోత ఉందనే పుకార్లు.!
- అన్ని శాఖల్లోనూ ఇదే తంతని ప్రచారం. దృష్టి పెట్టని అధికారులు.!
- ఆందోళన బాటలో మండల ప్రజా ప్రతినిధులు.!
- ఖాళీలు భర్తీ అయ్యేవరకు రిలీవ్ చేయకూడదని ప్రజాప్రతినిధులు డిమాండ్.!

**మెరకముడిదాం జూలై 6 మేజర్ న్యూస్:** ఇటీవల జరిగిన బదిలీల వ్యవహారం మండలంలో ప్రజానీకానికి ఇబ్బందులు తెచ్చి పెట్టే విధంగా, అంతా గందరగోళంగా ఉందని సమాచారం. బదిలీపై వెళ్లే వారికి వచ్చే వారికి సగానికి సగం తేడా ఉందని పుకార్లు రావడం తో అటు ప్రజల్లోనూ, ఇటు ప్రజా ప్రతినిధుల్లోనూ ఆందోళన మొదలైంది. అధికారుల్లో ఇంకొక వాదన కూడా వినిపిస్తుంది. ఇప్పటికైతే ఇంతేనని, రెండు నెలల్లో జరగబోయే, సచివాలయాల రేషనలైజేషన్ లో పూర్తిస్థాయిలో ఖాళీలు భర్తీ అయ్యే అవకాశం ఉందని ఒక అధికారి వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా మెరకముడిదాం మండలం అంటే అధికారులకు హడల్ ! ఇక్కడ ఉద్యోగం చేయాలంటే కత్తి మీద సామే. ఇక్కడకు బదిలీపై ఏ ఒక్క అధికారి కూడా స్వచ్ఛందంగా రావడానికి ఇష్టపడరు. వచ్చిన అధికారులు కూడా బదిలీపై ఎంత వేగం వెళ్లిపోదామా! అనే ధ్యాసతోనే ఇక్కడ పనిచేయడం తప్ప ఏ ఒక్క అధికారి కూడా మనస్సాక్షిగా పనిచేసిన దాఖలాలు లేవు. నిత్యం కలహాల కాపురాలతో పనిచేయడం కన్నా, ఎక్కడో ఒక చోట సాఫీగా ఉద్యోగం చేసుకుంటే మేలనే ఆలోచన అందరూ ఉద్యోగుల మదిలో ఉన్న మాటగా ఇటీవల బదలీ పై వెళ్లిన ఒక మండల స్థాయీ అధికారి "మేజర్ న్యూస్" కి తన మనసులో మాటను తెలియ జేశారు. ఇటీవల సంవత్సరం గడవక ముందు ఒకరు, ఆరునెలల్లో గడవక ముందే ఇంకొకరు మండలము నుండి "ఇద్దరు మండల స్థాయి ఉద్యోగులు బదిలీపై" వెళ్లిపోవడం ఇందుకు ఉదాహరణగా చెప్పవచ్చు. ఇదిలా ఉండగా ఇప్పుడు పెద్ద ఎత్తున జరిగిన సచివాలయ ఉద్యోగుల బదిలీ మండల ప్రజానీకానికి "పుండు మీద కారం చల్లినట్లు" అయింది. సచివాలయ వ్యవస్థ ప్రారంభంలో స్థానికులకు అదే చోట ఉద్యోగం చేసుకొనుటకు అవకాశం దక్కడం తో అప్పట్లో పెద్ద ఎత్తున మండలంలో ఉన్న 18 సచివాలయాలకు ఇంచు, మించుగా స్థానికులతోనే అన్ని శాఖల ఉద్యోగాలు భర్తీ అయ్యాయి. ఇప్పుడా పరిస్థితి లేదు. ప్రభుత్వ నిబంధనలు ప్రకారం సొంత మండలంలో ఉద్యోగ విధులు నిర్వహించకూడదన్న ప్రభుత్వ నిబంధనలతో మండలంలో పనిచేస్తున్న స్థానికులు అందరూ ఖాళీ అయిపోయినట్లేనని తెలుస్తోంది. స్థానికులు వెళ్లిపోవడంతో బయట వారు ఈ మండలానికి రావడానికి సుముఖత చూపక, విముఖత వ్యక్తం చేయడంతో మొన్న జరిగిన బదిలీల్లో మండలం నుంచి వెళ్లిన వారి స్థానాల్లో "అన్ని శాఖల్లోనూ" సగానికి సగం ఖాళీలు భర్తీ కాకుండా ఉండి పోయినట్లుగా విశ్వసనీయ సమాచారం ద్వారా తెలుస్తోంది. ఇదే కనుక నిజమైతే మండల పరిపాలన స్తంభించిపోయే అవకాశం మెండుగా ఉంది." మేజర్ న్యూస్" వచ్చిన సమాచారం మేరకు మాత్రమే ఈ వార్త రాయబడింది. ఈ సమాచారం నిజం అయితే, ఉద్యోగుల కొరతతో పథకాల అమలుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉంది. "మేజర్ న్యూస్" కు అందిన సమాచారం మేరకు ఇది వరలో మండలంలో పది మంది ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉండగా, అందులో ఏడుగురు బదిలీపై వెళ్లిపోయారు. వారి స్థానంలో ఒకరో , ఇద్దరో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు మాత్రమే మండలానికి వస్తున్నట్లు సమాచారం. ఇలా "ఈ ఒక్క శాఖలోనే కాదు" ప్రతి శాఖలోనూ కేటాయింపులు ఇదే విధంగా సగానికి సగం మాత్రమే ఉన్నట్లు సమాచారం. ఇదే కనుక నిజమైన పక్షములో ప్రజా ప్రతినిధులు అధికారులపై ఒత్తిడి తేవాలని పలువురు కోరుతున్నారు. ఖాళీ అయిన స్థానాలు భర్తీ అవ్వకుండా బదలీ అయిన ఉద్యోగులను రిలీవ్ చేయకూడదని, ఈ విషయాన్ని నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవ కిమిడి. కళా వెంకటరావు వారి దృష్టికి తీసుకు వెళ్లాలని ప్రజలు మండల ప్రజా ప్రతినిధులను కోరుతున్నారు. ఖాళీలు భర్తీ అయ్యేవరకు ప్రస్తుతం బదిలీ ఉద్యోగస్తులను రిలీవ్ చేయకుండా గౌరవ ఎమ్మెల్యే వారితో అధికారులకు ఆదేశాలు ఇప్పించాలని పలువురు మొరపెట్టుకుంటున్నారు. గౌరవ శాసనసభ్యులు ఈ సమస్యను సహృద్భావంతో స్వీకరించి మండలంలో పాలనాపరమైన ఇబ్బందులకు సమస్యలు తలెత్తకుండా చూడాలని ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# కనక మహాలక్ష్మీ అమ్మవారి ధర్మకర్తల మండలికి పోటీ..

- నేతలు చుట్టు ప్రదర్శనలు చేస్తున్న ఆశావహులు
- చైర్మన్ పదవికి పైరవీలు..
- జనసేన, టీడీపీ నేతల మధ్య గట్టిపోటీ
- గత సంఘటనలు నేపధ్యంలో దర్మకర్తల నియామకంపై అందరి దృష్టి ..



(విశాఖపట్నం/మేజర్‌న్యూస్)

కూటమి ప్రభుత్వం నామినేటెడ్ పదవులు ప్రక్రియ ప్రకటించిన నాటి నుంచి నియోజకవర్గాలోని ఆయా పార్టీల నాయకులు పలు పదవులపై కన్నేశారు. ఇందులో బాగంగా వివిధ ఆలయాలకు ధర్మకర్తల మండళ్లు నియమించనున్న నేపద్యంలో ఆశావహులు నేతలు చుట్టు ప్రదర్శనలు ప్రారంభించారు. ప్రధానంగా నగరంలోని శ్రీ కనక మహా లక్ష్మి అమ్మవారి దేవస్థానం చైర్మన్, ధర్మకర్తల పదవులకు గట్టి పోటీ ఉంది. కేవలం దక్షిణ నియోజకవర్గం వారినే కాకుండా ప్రక్క నియోజకవర్గం వారికి కూడా ధర్మకర్తల మండలిలో చోటు ఇవ్వడం ఆనవాయితీగా వస్తుంది. దీంతో నగర పరిధిలోని నియోజవర్గాల్లో పలువురు కూటమి నాయకులు కూడా ధర్మకర్తల మండలిలో చోటు కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే స్థానికంగా ఉన్న 38 వార్డులోని కూటమి నాయకులు తమ వార్డులో కనీసం మూడు ధర్మకర్తల పదవులైనా కేటాయించాలన్న డిమాండ్ కూడా ఉంది. దీంతో ఎవరికివారు ధర్మకర్తల పదవికోసం ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు.

### చైర్మన్ పదవిపై నాయకుల కన్ను..

అమ్మవారి దేవస్థాన ధర్మకర్తల మండలి చైర్మన్ పదవిపై నియోజకవర్గంలోని పలువురు నేతలు పోటీ పడుతున్నారు. టీడీపీ, జనసేన ఇరు పార్టీల నుంచి అధికపోటీ ఉంది. ఎన్నికల సమయంలో చాలా మంది నాయకులు తమకు చైర్మన్ పదవి ఇవ్వాలని అప్పటి కూటమి అభ్యర్ధి వంశీకృష్ణ శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్ళారట. దీనిపై ఆయన స్పష్టమైన హామీ ఇచారోలేదో తెలియదు కానీ.. కొంతమంది నాయకులు మాత్రం కనక మహాలక్ష్మీ చైర్మన్ పదవి ఇస్తానని వంశీ హామీ ఇచ్చారని చెప్పుకుని తిరుగుతున్నారు. ఇది ఎంతవరు వాస్తవం అనే విషయాన్ని ప్రక్కన పెడితే.. టీడీపీ ఒక నాయకుడు అయితే మరో అడుగు ముందుకు వేసి, తనకు చైర్మన్ పదవి ఇవ్వాలని నియోజకవర్గంలోని టీడీపీ నాయకుల నుంచి సంతకాలు సేకరణ చేసి టీడీపీ అధిష్టానానికి, ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్‌కు అందజేశాడు. అలాగే గతంలో వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు కొద్దినెలలు కనక మహాలక్ష్మీ దేవస్థానం చైర్మన్‌గా వ్యవహరించిన అప్పటి వైసీపీ నాయకుడైన, లిక్కర్ వ్యాపారి కూడా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నట్టు ప్రచారం జరుగుతుంది. గత ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌కు అత్యంత సన్నిహితునిగా పేరుగాంచిన సదరు నాయకుడు ఎన్నికల అనంతరం జనసేన పార్టీ తీర్ధం పుచ్చుకున్నాడు. అయితే ఆయన రాకను అప్పటిలో జనసేన శ్రేణులు అసంతృప్తి వ్య క్తం చేశాయి. ఆయన పార్టీలోకి వచ్చిన తరువాత ఎమ్మెల్యే పేరు చెప్పి బార్లు వద్ద మద్యం నైట్‌సేల్స్‌ను ఇష్టానుసారంగా విక్రయిస్తున్నారనే అపకీర్తి కూడా ఉంది. ఇటీవల 39వ వార్డులో తన బందువులకు చెందిన వైన్‌షాప్‌ను నివాస గృహాల మధ్య సదరు నాయకుడు ప్రారంభించాడు. విషయం తెలిసిన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ ఆ వైన్‌షాపును నిలిపివేయించి సదరు నాయకుని స్పీడ్‌కు బ్రేక్‌లు వేశారన్న ప్రచారం జరుగుతుంది. అయితే వైన్‌షాప్ నిలిపివేయడానికి చైర్మన్ పదవికి సంభందం లేదంటూ సదరు నాయకుడు కనక మహాలక్ష్మీ దేవస్థాన చైర్మన్ పదవి కోసం పైరవీలు ముమ్మరం చేస్తున్నాడట.. చైర్మన్ రేసులో ఉన్న నాయయకులకు పోటీ నుంంచి తప్పుకుని తమకు సపోర్టు చేయాలంటూ పలు ఆఫర్స్ కూడా చేస్తున్నారని కూటమి శ్రేణుల్లో చర్చ జరుగుతుంది.

### దాతలకు ప్రాదాన్యత నిభందనకు తూట్లు..

వాస్తవానికి ఆలయాల్లో ధర్మకర్తల పదవులు రాజకీయాలకు అతీతంగా దాతలకు కల్పించాలన్న నిభందన ఉంది. ధర్మకర్తల మండలిలో మొదటి ప్రాదాన్యత దాతలకు ఇవ్వాలన్న నిభందనను ఏ రాజకీయ పార్టీ కూడా పాటించడం లేదు. అయితే కనీసం పార్టీలోని ఆద్యాత్మిక చింతన, దైవభక్తి ఉండి ఆలయ సాంప్రదాయాలు పాటించే, విద్యావంతులైన నాయకులకు చైర్మన్ పదవి కేటాయిస్తే ఆలయ అభివృద్ధి జరుగుతుంది. సుమారు 14ఏళ్ల క్రితం కాంగ్రెస్ పార్టీ అధికారంలోఉన్నప్పుడు దేవస్థాన చైర్మన్‌గా వంకాయల సన్యాసిరాజు(తాతాజీ) వ్యవహరించినపప్పుడు ఆలయం చాల అభివృద్ధి చెందింది. ఆలయం చుట్టు ప్రక్కల పలు ఇల్లు కోనుగోలు చేయడంతో ఆయన సపలీకృతులు అయ్యారు. దీంతో ఆలయ విస్తీర్ణం పెరిగి భక్తులకు సౌకర్యాలు ఏర్పాడ్డాయి. తరువాత కనక మహాలక్ష్మి అమ్మవారి దేవస్తానం దర్మకర్తల మండలి చైర్మన్‌లుగా వచ్చిన వారు ఆయన అంతలా గుర్తింపు తెచ్చుకోలేదు. అలాగే ధర్మకర్తల మండలి నియమకాల్లో మరో నిభందన ఉంది. దేవాదాయ శాఖలో కాంట్రాక్టర్లుగా వ్యవహరించే వారు ధర్మకర్తల పదవులకు అనర్హులు. అయితే ఈ నిభందనను రాజకీయ పార్టీలు తుంగలో తొక్కుతున్నాయి. ప్రస్తుతం జనసేన పార్టీలో చేరిన లిక్కర్ వ్యాపారి తన పలుకుబడితో గతంలో కనక మహాలక్ష్మీ దేవస్థానంలో కాంట్రాక్టర్‌గా ఉంటూనే చైర్మన్ పదవిని పట్టేశాడు. దేవస్థానంలో తన యొక్క కాంట్రాక్టును నిభందనలకు విరుద్దంగా వారి బందువుల పేరున మార్చుకున్నాడు. అలాగే అమ్మవారి దేవస్థానంకు, కాంట్రాక్టర్‌కు మద్య జరిగిన ఒప్పందం ప్రకారం.. సదరు కాంట్రాక్ట్‌ను ఏ కారణం చేతనైనా మద్యలో కాంట్రాక్టర్ రద్దు చేసుకుంటే.. ఆ కాంట్రాక్టర్‌కు చివరిలో ఇవ్వల్సిన ఈఎండీ సోమ్ము శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారికి చేరుతుంది. కానీ చైర్మన్ అధికారాన్ని ఉపయోగించి, ఈవోపై ఒత్తిడి తీసుకువచ్చి అమ్మవారికి చెందాల్సిన ఈఎండీ డబ్బులను తీసుకున్నారన్న అపవాదును సదరు నాయకుడు మూటకట్టుకున్నాడు. వీటితో పాటు ఆలయంలో పలు వివాదలకు ఆ నాయకుడు అనతికాలంలోనే కారకుడయ్యారు. ఈనేపద్యంలో ఉత్తరాంద్ర ప్రజలకు ఆరాద్య దైవంగా వెలుగోందుతూ రాష్ట్రంలోని అదిక అదాయం వచ్చే ప్రముఖ పది ఆలయాల్లో ఒకటైన శ్రీ కనక మహాలక్ష్మీ దేవస్తాన ధర్మకర్తల మండలి నియమకాల్లో అన్ని అంశాలు పరగణలోకి తీసుకోవాలని స్థానిక ప్రజలు అకాంక్షిస్తున్నారు. చైర్మన్ పదవి విద్యావంతునికి, ఆలయ సాంప్రదయాలు పాటించి, ఆలయ అభివృద్ధికి దోహదపడేవారికి కేటాయించాలని భక్తులు కోరుకుంటున్నారు.

### గతంలో వివాదాల ధర్మకర్తలు..

దర్మకర్తల మండలి చైర్మన్ విషయాన్ని ప్రక్కన పెడితే గతంలో పలవురు ధర్మకర్తలు పలు వివాదాలకు మూలకారణమైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. గతంలో అమ్మవారి మార్గశిరమాసోత్సవాల్లో ప్రతిష్టాత్మకంగా జరుగుతున్న వేధసభకు ఒక దర్మకర్త మద్యం సేవించి వచ్చిన విషయం అప్పటిలో వివాదస్పదమైంది. ఆ వేదసభకు ముఖ్యఅతిధిగా విచ్చేసిన అలనాటి ఉమ్మడి రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ జె.వి.ఎస్.వి.ప్రసాద్‌తో మద్యం తాగిన సదరు దర్మకర్త వాగ్వివాదానికి దిగడంతో కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే గతంలో మార్గశిర గురువారం ఒక దర్మకర్త అడ్డదారి దర్శనాలకు తెరతీశాడు. అడ్డదారిలో తన బందువులకు, స్నేహితులకు దర్శనాలకు పెద్ద సంఖ్యలో పంపించడం మొదలు పెట్టాడు. దీంతో అప్పటి ఈవో ఆయా తలుపులకు తాళాలు వేశారు. దీనిపై అగ్రహం వ్యక్తం చేసిన సదరు ధర్మకర్త గునపాం పట్టుకుని వచ్చి తాళాలు పగులగొట్టే పనిచేశాడు. మరో ధర్మకర్త అయితే అమ్మవారి దేవస్థానం పేరుచేప్పి బూరి విరాళాన్ని దిగమింగాడు. గతంలో అమ్మవారి ఆలయ గత ధర్మకర్తల మండళ్లు పరిసీలిస్తే ధర్మకర్తలు చేసిన నిర్వాకాలు చాలా ఉన్నాయి. ఈ నేపద్యంలోనే దర్మకర్తల నియమకంలో కూడా వివాద రహితులను, సౌమ్యులను నియమించాలని భక్తులు కోరుకుంటున్నారు.

## తోటపల్లి కుడిప్రధాన కాలువ నీటిని విడుదల చేసిన మంత్రి సంధ్యారాణి





**గరుగుబిల్లి , జూలై 6, మేజర్ న్యూస్:** తోటపల్లి ప్రాజెక్టు కుడి ప్రధాన కాలువ ద్వారా ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కి సంబంధించి రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యారాణి ఆదివారం సాగునీటిని విడుదల చేశారు. ఈమేరకు మంత్రివర్యులు సంధ్యా రాణితో పాటు కురుపాం నియోజ కవర్గం శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి , పార్వతిపురం సబ్ కలెక్టర్ మరియు ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ, టిటిపిఆర్ సర్కిల్ పర్య వేక్షక ఇంజనీర్ స్వర్ణకుమార్, ట్రై కార్ బోర్డు సభ్యులు పువ్వల లావణ్య,తదితరులు పూజలు నిర్వహించి సాగునీటిని విడుదల చేశారు.అనంతరం కుడి ప్రధాన కాలువ హెడ్స్ స్లూయిస్ వద్ద తోటపల్లి ప్రాజెక్టు ఇంజనీరింగ్ అధికారులు కురుపాం నియోజక వర్గ%శీ% శాసనసభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమా వేశంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మరియు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రివర్యులు గుమ్మిడి సంధ్యా రాణి మాట్లాడుతూ తోటపల్లి కుడి ప్రధాన కాలువ ద్వారా శివారు భూముల సైతం సాగునీరు అందించ డం జరుగుతుందన్నారు.ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అపర భగీరధుడని అప్పట్లో తోట పల్లి ప్రాజెక్టును ప్రారంభించి శ్రీకాకుళం ,విజయనగరం,పార్వతి పురం మన్యం జిల్లాలను సస్యశ్యా మలం చేశారని తెలిపారు.అదే విధం గా లస్కర్ల నియామకానికి ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు ప్రతిపాద నలు అందజేయాలని ఇందుకోసం శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుంద న్నారు.పూర్ణపాడు లాభేసు వంతెన నిర్మాణం పనులు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.ప్రస్తుత ఖరీఫ్ సీజన్ కు సంబంధించి రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈకార్యక్రమానికి అధ్యక్షత వహించిన కురుపాం శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి మాట్లాడుతూ రైతులకు తోటపల్లి ప్రాజెక్టు ద్వారా నిరాటంకంగా సాగునీరు అందించ డమే తెలుగుదేశం ప్రభుత్వం లక్ష్యమన్నారు.శివారు భూములకు సైతం సాగునీరు అందే విధముగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తోటపల్లి,తారక రామ, పెద్దగెడ్డ ప్రాజెక్టుల పర్యవేక్షక ఇంజనీర్ కె వి ఎన్ స్వర్ణకుమార్, తోటపల్లి ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హెచ్ మన్మధరావు,డి ఈ ఈలు తంగుడు రఘునాధనాయు డు, తెలుగుదేశం పార్టీ నాయకులు మర్రాపు పురుషోత్తంనాయుడు, మరడాన తవిటినాయుడు,అంబటి తవిటినాయుడు(రాంబాబు), ముదిలిబాబు విజయవాంకుశం ట్రైకార్ బోర్డు సభ్యులు పువ్వల లావణ్య,తోటపల్లి పాత రెగ్యులేటర్ పరిధిలోని కుడి కాలువ కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపి నాయుడు,యామల శ్రీనువాసరా వు,జే ఈ లు పాలూరి శ్రీనువాస రావు,తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ నివారణ టీకాలు



**పాలకొండ, జూలై 6, మేజర్ న్యూస్:** ప్రపంచ జూనో సిస్ దినోత్సవం సందర్భంగా ఆదివారం పాలకొండ ఏరియా పశువైద్యశాలలో పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ నివారణ టీకాలు చేయడమయినది .ఈ కార్యక్రమాన్ని జిల్లా పశు సంవర్ధక అధికారి డా.మన్మధరావు ప్రారంభించారు.ఈ కార్యక్రమంనందు 45 పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడమైనది.ఈ సందర్భంగా జిల్లా పశుసంవర్ధక అధికారి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ,పిల్లులకు ఏటా ఒక్కసారిఅయిన రేబిస్ టీకాలు వేయించాలని తద్వారా జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టవచ్చునని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక పశు వైద్యశాల సహాయ సంచాలకులు డా.మాణిక్యరావు , వీరఘట్టం మండల పశువైద్య అధికారి డా.చైతన్య శంకర్ ,పశువైద్యశాల సిబ్బంది మరియు పలువురు పెంపుడు కుక్కల యజమానులు పాల్గొన్నారు




## మట్టిలో మాణిక్యం మణికంఠ



**పాలకొండ, జూలై 6 (మేజర్ న్యూస్):** సాధారణ గిరిజన కుటుంబంలో పుట్టి భారత కబడ్డీ జట్టు ప్రోబబుల్స్ కు సెలెక్ట్ అయిన సీతంపేట ఆదివాసీ బిడ్డ పాలక మణికంఠను పార్వతీపురం మన్యం జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లా కొండలరావు, సెక్రటరీ వెన్నపు చంద్రశేఖర్ ఘనంగా సత్కరించారు. గౌరవ అధ్యక్షులు పల్లా కొండలరావు మాట్లాడుతూ మట్టిలో పుట్టిన మాణిక్యంగా పాలక మణికంఠను అభివర్ణించారు, భవిష్యత్తులో క్రీడలలోకి వచ్చే యువతకు స్ఫూర్తిదాయకంగా మణికంఠ ఎదుగుదల ఉందని దాన్ని అలాగే కొనసాగించి ఈ ప్రాంతానికి మంచిపేరు తీసుకురావాలని తెలిపారు. ఈమధ్య హరిద్వార్ లో జరిగిన నేషనల్ మీట్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కెప్టెన్ గా వ్యవహరించిన మణికంఠ ఆటతీరును చూసి భారత ప్రాబబుల్స్ కు ఎన్నిక చేసినట్టు సెక్రటరీ వెన్నపు శేఖర్ తెలిపారు. తనను ఎంతగానో ప్రోత్సహించి శిక్షణ ఇచ్చిన కోచ్ లకు, పల్లా కొండబాబు గారికి, వెన్నపు శేఖర్ గారికి మణికంఠ కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా ఏకలవ్య జయంతి వేడుకలు




**మక్కువ, జూలై 6 (మేజర్ న్యూస్):** మక్కువ మండలం వెంకట బైరి పురం గ్రామంలో ఆది వారం నాడు ఏకలవ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలి ఏకాదశి ని పుర స్కరించుకొని గ్రామంలో ఎరుకుల కులస్తులు ఏకలవ్య జయంతి వేడుకలు జరుపుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎరుకుల సేవా సంఘం సభ్యులు మన్యం జిల్లా అధ్యక్షులు గొర్లి పోలీస్ , మహిళ అధ్యక్షురాలు గొర్లి సుజాత సాలహదారులు గొర్లి సంగమేష్ గొర్లి హరి అలాగే స్టేట్ యూత్ జాయింట్ సెక్రటరీ పాలవలస శంకరావు లతో పాటు గ్రామంలో గల ఎరుకులు కులస్థులు పాల్గొన్నారు.

## 9న జరిగే దేశవ్యాప్త కార్మిక సమ్మెను జయప్రదం చేయండి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 6 (మేజర్ న్యూస్):** ఈనెల 9న జరుపతలపెట్టిన సార్వత్రిక సమ్మె జయప్రదానికై గుమ్మ లక్ష్మీపురం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో ఆదివారం వివిధ రంగాల కార్మికులతో సిఐటియు మండల కన్వీనర్ కే. గౌరీశ్వరరావు అధ్యక్షతన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి బి వి రమణ మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక, కర్షక సమ్మెను జయప్రదం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. రాజ్యాంగం కల్పించిన కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్లను ప్రవేశపెట్టడం ద్వారా కార్మికుల యొక్క హక్కులను కేంద్ర ప్రభుత్వం హరిస్తున్నదని విమర్శించారు. అలాగే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికుల యొక్క వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటితరంగ కార్మికులకు సమగ్ర చట్టం చేయాలని, భవనిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు నిధులను భవననిర్మాన కార్మికులకే ఖర్చు పెట్టేలా చట్టం రూపొందించాలని డిమాండ్ చేసారు. ప్రభుత్వ పథకాలలో పనిచేస్తున్న అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు కనీస వేతనాలు చెల్లించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.గిరిజనులు, రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలని, గ్రామీణ వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయాలని అన్నారు. అనంతరం సమ్మెకు సంబంధించిన కరపత్రాలను వివిధ సంఘాల నాయకులు విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి యూనియన్ నాయకులు సత్యవతి, కస్తూరి,సుధా, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు శ్రీలత, మధ్యాహ్నం భోజనం సంఘం నాయకులు లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ టీకాలు



**గుమ్మలక్ష్మీపురం, జూలై 6 (మేజర్ న్యూస్):** నేడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా గుమ్మలక్ష్మీపురం మండలం, భద్రగిరి పశు వైద్యశాల దగ్గర సుమారుగా 50 కుక్కలకి ఉచిత రేబిస్ వ్యాధి టీకాలను పశు వైద్యధికారి పి. లక్ష్మణరావు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జూనోసిస్ అనగా పెంపుడు జంతువులు నుంచి మనుషులకు మరియు మనుషులు నుంచి పెంపుడు జంతువులకు సంక్రమించే వ్యాధని,అందువలన ఈ రేబిస్ టీకాలను ప్రతి ఏడాది పెంపుడు కుక్కలకి పశు సంవర్ధక వారు ఉచితంగా వేయడం జరుగుతుందన్నారు.అందువలన కుక్కలు పెంపకం దారులు తప్పనిసరిగా ఈ టీకాలను మీ కుక్కలకు వేయించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో వెటర్నరీ అసిస్టెంట్ పవన్ కుమార్, సిబ్బంది మరియు కుక్కల యజమానులు పాల్గొన్నారు.

## విద్యాశాఖ కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావాలి



**గరుగుబిల్లి, జూలై 6 ,మేజర్ న్యూస్:** మండల విద్యాశాఖ కార్యక్రమాల్లో గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లు భాగస్వామ్యం కావాలని మండల విద్యాశాఖ అధికారి (1)సామల సిం హాచలం అన్నారు.మండల కేంద్రంలో ని విద్యాశాఖ కార్యాలయంలో గ్రామ సచివాలయాల వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి సామల సింహాచలం మాట్లా డుతూ గ్రామాల్లో ఉన్న బడి ఈడు పిల్లలను శత శాతం నమోదు చేసేం దుకు,అదేవిధంగా ప్రభుత్వ పరంగా అందచేస్తున్న తల్లికి వందనం పథ కానికి అర్హులందరినీ గుర్తించి ఆ సమాచారాన్ని మండల విద్యాశాఖ కార్యాలయముకు అందజేయాలని కోరారు. జూలై 10న జరగనున్న మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ ని విజయవంతం చేసేందుకు ఉపాధ్యా యులకు సహకరించాలన్నారు. స్వర్ణాంధ్ర 2047 విజన్ లో భాగంగా పీ 4 కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని సూచిం చారు.ఈకార్యక్రమంలో ఎం ఈ ఓ 2 కె కొండలరావు, వెల్ఫేర్ అసిస్టెంట్లు గంట జనార్ధననాయుడు, పూడి మన్మధరావు,సీమల రవికుమార్, నెల్లి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## శివ్వాంలో కూటమి ప్రభుత్వ పాలనపై ఇంటింటికి కరపత్రాలు పంపిణీ



**గరుగుబిల్లి, జూలై 6, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం సంవత్సరం పాలనలో చేపట్టిన అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకై సుపరి పాల నలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని శివ్వాం గ్రామంలో తోటపల్లి కుడి కాలువ పరిధిలోని కొత్తూరు నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు గుంట్రెడ్డి అప్పలనాయుడుల ఆధ్వర్యంలో ఆదివారం ఇంటిటికి కరపత్రాలు పంపిణీ చేశారు. సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.కార్యక్రమం అనంతరం నీటి సంఘం అధ్యక్షులు పల్ల పాపినాయుడు, టిడిపి నాయ కులు గుంట్రెడ్డి అప్పలనాయుడులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసు కోవడం జరుగుతుం దన్నారు.అదేవిధంగా సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కు తుందన్నారు.కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమం లో పల్ల సాయిరాం,తదితర నాయ కులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## బీజామృతంతో విత్తన శుద్ధి చేస్తే పంటల అభివృద్ధి



**పాచిపెంట, జూలై 6, మేజర్ న్యూస్ :** బీజామృతంతో శుద్ధి చేసిన విత్తనాలను నారు పోసుకుంటే పంటల అభివృద్ధి చెంది అధిక దిగుబడులను పొందవచ్చునని ఏపీ సీఎన్ ఎఫ్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఎం శ్రావణ్ కుమార్ రైతులకు సూచించారు. మండలంలో ఆదివారం పాంచాలి గ్రామంలో సామూహిక విత్తన శుద్ధి కార్యక్రమాన్ని మండల వ్యవసాయ శాఖ అధికారి కొల్లి తిరుపతిరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్ట్ మేనేజర్ ఎం శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ బీజామృతంతో విత్తనాలను శు ద్ధి చేయడం వలన తెగుళ్ళ నుండి రక్షణ పొందడమే కాకుండా విత్తన మొలక శాతం కూడా పెరుగుతుందని తెలిపారు. 100 లీటర్ల నీటికి ఐదు లీటర్ల ఆవు మూత్రం కలిపి దానిలో 10 కేజీల ఆవు పేడను ఒక గుడ్డ సంచిలో మునిగి ఉండేటట్లు ఒక రోజంతా ఉంచి మరుసటి రోజు ఆ ద్రావణానికి 250 గ్రాముల సున్నం కలిపి సరిపడినంత విత్తనానికి పిచికారీ చేసుకుంటూ ద్రావణాన్ని బాగా పట్టించి రెండు గంటలు ఆరబెట్టిన తర్వాత నారు పోసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ గూడెపు యుగంధర్ మాట్లాడుతూ ఎలాంటి ఖర్చు లేకుండా తయారయ్యే బీజామృతం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. కేవలం 10 నిమిషాల శ్రమతో మన పంటలను రక్షించుకోవచ్చు అని కాబట్టి రైతులందరూ ఈ విధానాన్ని తప్పక పాటించాల్సిన అవసరం ఉందని తెలిపారు. విత్తనాలను బీజామృతంతో శుద్ధి చేసిన అనంతరం నారును కూడా శుద్ధి చేసుకుంటే మరింత ఫలితాలు వస్తాయని వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు ఈదిబిల్లి శ్రీను, ప్రకృతి సేద్య ప్రతినిధులు యశోదమ్మ, తిరుపతి నాయుడు మరియు రైతులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీలు నిర్వహించిన ఎస్ఐ రాజేష్



**సీతానగరం జులై 6 మేజర్ న్యూస్:** స్థానిక హనుమాన్ జంక్షన్ లో ఆదివారం ఎస్సై ఎం రాజేష్ వాహనాలు తనిఖీలు నిర్వహించారు అనంతరము వాహనదారులతో మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని ధరించడం వలన వారికి ఎంతో మేలు చేకూరుతుందని అంతే కకుండా వాళ్ళ కుటుంబానికి రక్షణ అని అన్నారు అలాగే తెలియని వ్యక్తులు అనుమానిత కాల్స్ వస్తే వాటిని తిరస్కరించాలని అంతేకాకుండా వాట్సాప్ ల ద్వారా వచ్చే మెసేజ్లను గమనించాలని సైబర్ నేరాల పట్ల అవగాహన ఉండాలన్నారు అలాగే యువత మత పదార్థాలకు పదార్థాలకు బానిస కాకుండా ఉండాలని ప్రతి ఇంటి యజమాని వారి పిల్లలను పట్ల ఎప్పుడు అవగాహన కలిగి ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది తిరుపతిరావు తో పాటు వాహనదారులు పాల్గొన్నారు

## ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం: ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 6 (మేజర్ న్యూస్):** రాష్ట్ర ప్రజల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ప్రధాన లక్ష్యం అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. కొమరాడ మండలం, కొత్త, పాత మర్కొండపుట్టి గ్రామాల్లో ఆదివారం జరిగిన సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి, ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పూలమాల వేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలతో డోర్ టూ డోర్ తిరిగి పథకాలపై ప్రజలకు అడిగి తెలుసుకొన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి సంధ్యారాణి మాట్లాడుతూ, రాష్ట్రంలో టీడీపీ కూటమి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలందరు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రజలకు పునర్నిర్మాణ యుగం ప్రారంభమైందని అన్నారు. ప్రజల అభివృద్దే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి కుటుంబానికి గౌరవప్రదమైన జీవన స్థితిని కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, తెలుగుదేశం పార్టీ ప్రజల సంక్షేమం కోసం, ముఖ్యంగా రైతులు, మహిళలు, యువత మరియు వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలను అందించడం కూటమి ప్రభుత్వం లక్ష్యం అని ఆమె అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలపై ప్రతి ఇంటిలోకి వెళ్లి గడపగడపకూ చంద్రబాబు నాయుడు సంకల్పాన్ని చాటి చెప్పారు. గత ఐదేళ్లలో వైసీపీ హయాంలో జరిగిన నష్టంతో పాటు ఏడాది కాలంలోనూ ప్రజలు మెచ్చిన పాలన అందించామని వివరించారు. అత్యధిక కుటుంబాలకు మేలు చేకూర్చేలా తల్లికి వందనం కింద గతంలో ఇంటిలో ఒక్కరికే రూ.13 వేలు చెల్లిస్తే, ఇప్పుడు ఇద్దరికి మించి పిల్లలున్న వారందరికి రూ.30 నుంచి 60వేల వరకు తల్లి ఖాతాలో జమ చేసిన విషయాన్ని వివరించారు. అనంతరం ఎమ్మెల్యే జగదీశ్వరి మాట్లాడుతూ.. కొద్దిరోజుల వ్యవధిలోనే అన్నదాత సుఖీభవ కింద రైతులకు అండగా నిలవడం, ఆగస్టు నుంచి మహిళలందరికి ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వీరేష్ చంద్ర దేవ్, ట్రైకార్ బోర్డు డైరెక్టర్ పువ్వల లావణ్య, నాయకులు శేఖర్ పాత్రుడు, త్రినాథం, వెంకటనాయుడు, మధుసూదన్ రావు, సంతోషి, సర్పంచ్, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## కూటమి ఏడాది పాలనలో అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట



**గరుగుబిల్లి, జూలై 6, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడం జరిగిందని తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్దింటి శ్రీధర్, ఏగిరెడ్డి సింహాచలం నాయుడు అన్నారు.మండల పరిధి లోని కొత్తూరు గ్రామంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పథకాలపై ఇంటింటి ప్రచారం నిర్వహించారు.సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా అదివారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు.ఇంటింటి ప్రచార కార్యక్రమం అనంతరం టీడీపీ నాయకులు పెద్దింటి శ్రీధర్, ఏగిరెడ్డి సింహాచలంనాయుడులు మాట్లా డుతూ ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుతోనే అభివృద్ధి సాధ్యమన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంవత్సర పాలనపై ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని,అదే విధంగా రాబోయే రోజుల్లో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ఈరాష్ట్రాన్ని ముందుకు తీసుకు వెళ్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈసంవత్సరంలో ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుం దన్నారు.ఈకార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు ద్వారపురెడ్డి రామచంద్ర,తదితరులు పాల్గొన్నా రు.

## కృష్ణపల్లి దివంగత సర్పంచ్‌కి కడసారి కన్నీటి వీడ్కోలు



**పార్వతీపురం, జులై 06, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మండలం, కృష్ణపల్లి గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకులు గ్రామ సర్పంచ్ బోను రామీనాయుడు గత కొన్ని వారాలుగా అ నా రో గ్య ం తో బాధపడుతూ నేడు వేకువ జామున వారి స్వగృహం నందు స్వర్గస్తులైనారు అన్న విషయం నాయకుల ద్వారా తెలుసుకున్న స్థానిక మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు గ్రామానికి విచ్చేసి నాయుడు భౌతిక కాయానికి నివాళులు అర్పించి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేస్తూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేసారు. అనంతరం నాయుడు గారి అంతమ యాత్రలో పాల్గొని మరుబూమి వద్ద జరిగిన సంస్కరణల్లో పాల్గొని తప్తశోక హృదయంతో కడసారి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ జమ్మాన ప్రసన్న కుమార్, సీతానగరం మండల పార్టీ అధ్యక్షులు బోమ్మి రమేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు కడసారి వీడ్కోలు లో పాల్గొన్నారు.

## మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**విజయనగరం టౌన్, జూలై 06, మేజర్ న్యూస్:** విశ్వబ్రా హ్మణ యూత్ అసోసియేషన్ అనుబంధ మహిళా విభాగం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఆదివారం బొండాడవీధి శ్రీకామాక్షి అమ్మవారి దేవస్థానం కళ్యాణమండపంలో ఉచితంగా కళ్లు, దంత పోటు,రక్తపోటు, గుండె సంబంధిత పరీక్షలు నిర్వహించినట్లు మహిళా విభాగం అధ్యక్షురాలు కందికుప్ప సునీత తెలిపారు. పట్టణంలోని పుష్పగిరి ఆసుపత్రి, వి.డెంటల్ కేర్, విశాఖపట్టణం కేర్ ఆసుపత్రుల సహకారంతో ఈ ఉచిత వైద్య శిబిరం నిర్వహించినట్లు అధ్యక్షురాలు సునీత తెలిపారు, ఈ శిబిరానికి స్థానికులనుండి అనూహ్య స్పందన లభించింది. పరీక్షల అనంతరం ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డా ఏ.అజయ్, డా.డి.ఎస్.వి.వేణి, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు అనుపోజు విజయ్ కుమార్, సంఘం కార్యదర్శి తోలేటి ఝాన్సిరాణి, ఉపాధ్యక్షులు నాగుమల్లి సత్యలక్ష్మి, శ్రీనివాసరావు, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## పెంపుడు కుక్కల పట్ల వ్యక్తిగత జాగ్రత్తలు వహించాలి



**సీతానగరం జులై 6 మేజర్ న్యూస్:** పెంపుడు కుక్కల పట్ల వ్యక్తిగత జాగ్రత్తలు వహించాలని మండల పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాస్ అన్నారు ఈ మేరకు ఆదివారం నాడు ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా సీతానగరం పశువైద్యశాలలో పరిధిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో. పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ నివారణ టీకాలు ఆయనతో పాటు వైద్యాధికారి రామారావు వెయ్యడం జరిగింది. . ఈ కార్యక్రమంనందు పెంపుడు కుక్కలకు ఉచిత రేబిస్ వ్యాధి నిరోధక టీకాలు వేయడమైనది. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి మాట్లాడుతూ పెంపుడు కుక్కలకు ,పిల్లులకు ఏటా ఒక్కసారిఅయిన రేబిస్ టీకాలు వేయించాలని తద్వారా జంతువుల నుంచి మనుషులకు వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టవచ్చునని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో స్థానిక పశువైద్యశాల సహాయ సంచాలకులు తో పాటు తదితరులు పాల్గొన్నారు

## ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు



**గరుగుబిల్లి ,జులై 6 ,మేజర్ న్యూస్:** రాష్ట్రీయ స్వయం సేవక సంఘం ఆధ్వర్యంలో కుల కార్య క్రమాలను నిర్వ హించడం జరుగుతుం దని సంఘ ప్రచారక్ శివ,కండ ప్రచారక్ పద్మనాభం అన్నా రు.మండల కేంద్రం లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆర్ ఎస్ ఎస్ వంద సంవత్సరాలు పూర్తి చేసు కున్న సందర్భంగా పలు కార్యక్రమా లను నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో సంఘ ప్రచారక్ శివ, కండ ప్రచారక్ పద్మనాభంలు సంఘం యొక్క విధి విధానాలను మరియు భవిష్యత్తులో చేయబోయే కార్యక్రమాల గురించి కార్యకర్తలకు వివరించారు. ఈకార్య క్రమంలో మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పెదిరెడ్డి అశోక్, నల్ల తిరుపతినాయుడు, కలిశెట్టి శ్రీనివాస రావు, బిజెపి నాయకులు తుమ్మ గుంట శంకర్రావు,కలిశెట్టి నరసింగ రావు,ఉద్దవోలు సత్యనారాయణ, తోపాటు, అమరాపు రామకృష్ణ, సతిపిడకల సతీష్,తదితరులు పాల్గొన్నారు.

## పాచిపెంటలో ఇంటింటికి తెలుగుదేశం - సుపరిపాలనలో తొలి అడుగు



**పాచిపెంట, జూలై 6, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఇంటింటికి తెలుగుదేశం సుపరి పాలనలో తొలి అడుగు అను కార్యక్రమంలో గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తూ ఏడాది కాలంలో తెలుగుదేశం పార్టీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను గురించి వివరించడం జరిగిందని అనంతరం కరపత్రాలను పంపిణీ చేసినట్లు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు నడి పిల్లి మెహర్ బాబా ఏఎంసి డైరెక్టర్ పూసర్ల నర్సింగ్ రావు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ పల్లేడ ఉమామహేశ్వరరావు మరియు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆషాఢ శుద్ధ ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు



**గరుగుబిల్లి, జులై 6, మేజర్ న్యూస్:** ఉత్తరాంధ్రలో చిన్న తిరుపతిగా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వర స్వామి ఆలయంలో ఆషాఢ శుద్ధ ఏకాదశి(శయన ఏకాదశి) పర్వదినం సందర్భముగా ఆదివారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ మేరకు ఉదయం సుప్రభాతసేవ, ఆరాధన, మంగళశాసనములు, విశేషహోమములు,తదితర పూజా కార్యక్రమాలను ఆలయ ప్రధాన అర్చకులు వి వి అప్పలాచార్యులు ఆధ్వర్యంలో నిర్వహించారు. అనం తరం భక్తులకు సర్వదర్శనంకు అనుమతించారు. అదే విధంగా ఆలయ ప్రాంగణంలో శ్రీ వెంకటేశ్వర స్వామి "విశేష కళ్యాణం "ను ఘనం గా నిర్వహించారు. రావివలస గ్రామా నికి చెందిన రంపా వెంకటరమణ మూర్తి దంపతులుతో పాటు,సమీప గ్రామాలకు చెందిన భక్తులు ఒడిస్సా రాష్ట్రము నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీస్వామి వారి కళ్యాణం జరిపించుకున్నారని దేవస్థానం కార్యనిర్వహణ అధికారి వి వి సూర్యనారాయణ వెల్లడించా రు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న భక్తులకు దేవస్థాన అధికారులు ఉచిత ప్రసాదమును అందజేశారు. ఈకార్యక్రమంలో దేవస్థానం సిబ్బంది గంట శ్రీధర్ నాయుడు, పెదారపు పోలిరాజు, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా జగన్నాథుని బహుదా యాత్ర



**లక్కవరపుకోట, జూలై 06: మేజర్ న్యూస్**మండలం లో శ్రీ సీతా రామాలయం ప్రాంగణంలో 9 రోజులు పాటు పూజలు అందుకున్న జగన్నాథుడు తిరుగు ప్రయాణం యాత్ర ఆదివారం ఘనంగా నిర్వహించారు వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ గ్రామ పెద్దలు సంగం గోవింద శ్రీ నాదు పెదబాబు జామి అప్పలరాజు ఇటుకుల శ్రీను తదితరులు రదయాత్ర పాల్గొన్నారు ఆలాగే గ్రామం లోని యువత మహిళలు అధిక సంఖ్య లో పాల్గొని మేళ తాలాల మధ్య కోలాట ఆటలతో ఊరేగింపు నిర్వహించారు స్వామి వారు సోదరుడు బలభద్రుడు సోదరి సుభద్రలతో ఊరేగింపుగా పుర వీధుల్లో తిరుగుతూ భక్తులకు కనువిందు చేసారు ఈ సందర్బంగా శ్రీ హరి శర్మ మాట్లాడుతు స్వామి వారు తన తల్లి అయినా గుండిచా దేవి ఆలయం లో 7 రోజులు సేద తీరి తిరిగి పూరి కి రథం పై దశమి రోజున బయలు దేరుతారని దీనినే బహుదా యాత్ర అని కూడా పిలుస్తారు అన్నారు అసాడ శుద్ధ ఏకాదశి రోజున స్వామి వారు బంగారు ఆభరణాలతో అలంకరించబడి ద్వాదశి నారోజు పూరి జగన్నాథుని ఆలయం లో రత్న సింహాసనం పై కొలువు దీరుతారని అప్పటి నుంచి భక్తులకు గుడిలో దర్శనం ఇస్తారని తెలిపారు జగన్నాథుని రథయాత్ర గురించి బ్రహ్మ పురాణం పద్మ పురాణం లో ప్రస్తావించారని విష్ణు స్వరూపులైన జగన్నాథ స్వామిని నమ్ముకున్న వారికి ఎటువంటి ఆపదలు వచ్చిన తొలిగిపోతాయని జగన్నాథుని రూపం ఒక అద్భుతం అని పూరిలోవున్నా ఆలయ చరిత్ర ఒక అద్భుతమని ఎన్నో అద్భుతాలకు నిలయమైన పూరీ జగన్నాథ్ ని ఆలయాన్ని దర్శించడం ఆయన్ని పూజించడం ద్వారా మనం ఎన్నో శుభ ఫలితాలను పొందవచ్చని పేర్కొన్నారు

## గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కొరవడిన సంక్షేమం





- తీవ్ర ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు
- ఉడికి ఉడకని వంటలపై తీవ్ర ఆగ్రహం
- వార్డెన్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి
- ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ డిమాండ్

**గుమ్మలక్ష్మీపురం, జూలై 6 (మేజర్ న్యూస్):** పార్వతీపురం మన్యం జిల్లాలో పలు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల్లో సంక్షేమం కొరవరిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. రవికుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం పార్వతీపురం మండలం, డోకి శీల గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించామని అన్నారు. వస్తు గృహంలో మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం పెట్టడం లేదని విద్యార్థులు తెలియజేశారన్నారు. ఆదివారం మెనూలో బిర్యానీ మరియు చికెన్ ఉంటే, అన్నం మరియు చికెన్ పెట్టారని,చికెన్ లో మిల్ మేకర్లు కలిపి విద్యార్థులకు పెట్టడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా చికెన్ కూడా సక్రమంగా ఉడకలేదని,వసతిగృహం చెత్తాచెదారాలతో నిండి,దానిని విద్యార్థులే శుభ్రపరచడం చూస్తుంటే చాలా బాధ కలిగిందని అన్నారు. అలాగే వసతి గృహంలో విద్యార్థులు ఫోన్లుతో ఆడుకోవడం చూసి ఆశ్చర్యం కలిగిందన్నారు. అక్కడ పట్టించుకునే వారే లేక విద్యార్థులు రోడ్లపై తిరుగుతున్నారని అన్నారు. విద్యార్థులకు ఏమైనా జరిగితే బాధ్యత ఎవరిదని ప్రశ్నించారు. నాణ్యమైన భోజనం అందడం లేదని విద్యార్థులు తల్లిదండ్రులు కూడా తెలియజేశారని అన్నారు. అక్కడ పనిచేస్తున్న వాచ్మెన్ విద్యార్థుల మధ్యలో ధూమపానం చేయడం చాలా బాధాకరమన్నారు. అక్కడ పనిచేస్తున్న వార్డెన్ 5 గంటలకు వెళ్ళిపోతున్నారని విద్యార్థులు తెలియచేశారన్నారు. రాత్రి సమయంలో ఎవరూ లేకపోవడం వలన విద్యార్థులు బయటకు తిరుగుతున్నారని తెలియజేశారు. అలాగే వసతి గృహంలో పూర్తిస్థాయిలో బాత్రూం లేక, విషసర్పాల మధ్య కాలకృత్యాలు తీర్చుకుంటున్నారని చెప్పడం ఆవేదన వ్యక్తం చేసామన్నారు. తక్షణమే నిర్లక్ష్యంగా ఉన్న వార్డెన్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. పేద విద్యార్థులకు పూర్తిస్థాయిలో సంక్షేమం అందించాలని కోరారు. లేనియెడల భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు చరణ్, వికాస్ పాల్గొన్నారు.

## 9న విద్యార్థులకు రామాయణంపై పోటీలు

**లక్కవరపుక్టో, జూలై 06: మేజర్ న్యూస్:** మండలంలోని ఎల్ల కోట మేజర్ పంచాయతీ విశాఖ అరకు ప్రధాన రహదారి హాస్టల్ జంక్షన్ వద్దగల శ్రీ సాయి మందిరం లో గురు పౌర్ణమి పురస్కరించుకొని బుధవారం నుంచి గురువారం వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు బుధవారం రోజున ఉదయం 7.30 గంటల నుంచి శ్రీ విగ్నేశ్వర శ్రీ దత్త శ్రీ ఆంజనేయ శ్రీ లక్ష్మి సామెత సాయి నాథునికి ప్రత్యేక అర్చనలు శ్రీ లక్ష్మి గణపతి హోమం హరే రామ సంకీర్తన నిర్వహించడం జరుగుతుంది అని గురువారం గురు పౌర్ణమి రోజున మేలు కొలుపు హారతి పాలాభిషేకం సర్వదేవతా సహిత శ్రీ గురు హోమం పూర్ణాహుతి మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు అలాగే గురు పౌర్ణమి సందర్భంగా విద్యార్థులకు రామాయణంలోని సుందరకాండ శ్రీకృష్ణ చరితామృతం అవతరణ ఘట్టములపై పై బహుళైచ్ఛిక ప్రశ్నలకుసంబందించి పరీక్ష ఉంటుంది అని గెలుపొందిన వారికి బహుమతులు జరుగుతుందని ఉచితంగా మెడికల్ క్యాంపు నిర్వహిస్తామని ఈ పూజా కార్యక్రమాలు వేదపండితులు అక్కా జోస్యులశ్రీ హరి శర్మ ఆధ్వర్యంలో జరుగుతాయని కమిటీ సభ్యులు తెలిపారు పోటీల్లో పాల్గొనదచిన వారు కమిటీ సభ్యులను సంప్రదించాలని తెలిపారు

## వేధింపులు భరించలేక గిరిజన వివాహిత ఆత్మహత్య




**పాచిపంట, జూలై 6, మేజర్ న్యూస్:** వేధింపులు భరించలేక గిరిజన వివాహిత ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా 3వెలుగులోనికి వచ్చింది. గుమ్మడి గూడ గ్రామానికి చెందిన మజ్జి పైడమ్మ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తన కూతురు అయినటువంటి మజ్జి సీమామ్మ ను పాసిలవలస గ్రామానికి చెందిన పెదకాపు రామయ్య కుమారుడు అయినటువంటి పెదకాపు ఎరకయ్యతో సంవత్సరం క్రితం వివాహం జరిగిందని, అత్తగారింట్లో వివాహం జరిగినప్పటి నుండి అత్త, మామ మరియు భర్త వేధింపులకు గురి చేసే వారిని ఈ విషయమై పెద్దల సమక్షంలో గ్రామ పంచాయతీ పెట్టడం జరిగిందని, పెద్దల సమక్షంలో తగువు పెట్టగా మరి ఇంకెప్పుడు వేధింపులు కు గురి చేయమని పెద్దల సమక్షంలో అంగీకరించడం జరిగిందని తెలిపారు. గత కొద్ది రోజుల నుండి ఎప్పటిలాగే నా కూతురును వేధింపులు పెట్టగా వాటిని భరించలేక నాలుగైదు రోజుల క్రితం అత్తవారి ఇంటి నుండి బయటకు వచ్చి ఎవరికీ తెలియకుండా కొండమీద ఉన్న చెట్టుకి ఉరివేసుకొని చనిపోయింది అని మా అల్లుడు పెదకాపు ఎరకయ్య చెప్పడంతో ఆ సంఘటన స్థలానికి మేము వెళ్లి చూడగా చెట్టుకి ఊరు పోసుకొని ఉండడం చూసి భయభ్రాంతులకు చెంది పోలీసులకు సమాచారం ఇవ్వడం జరిగిందని, తల్లి మజ్జి పైడమ్మ కూతురు చనిపోయిందని ఫిర్యాదు చేయడంతో పాటు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించడం జరిగినది. మృతురాలి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్సై కే వెంకట సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## విద్యార్థులుకు ప్రశంసా పత్రాలను అందించిన ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 06: మేజర్ న్యూస్:** స్వరరాగ సంగీతాలయ పేరు మీద దేశ విదేశాలలోనూ మరియు ప్రముఖ పట్టణాలలోనూ నివసిస్తున్న సుమారు 35 మంది విద్యార్థినీ విద్యార్థులకు కర్ణాటక సంగీతంలో ప్రవేశ పరీక్షను ప్రభుత్వ ఆధ్వర్యంలో 2024 సంవత్సరంలో నిర్వహించారు. ఈ పరీక్షలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు మరియు జ్ఞాపికలను గౌరవ బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్ వి ఎస్ కే కే వి రంగారావు చేతుల మీదుగా అందజేశారు. ప్రధమ స్నాతకోత్సవాన్ని శ్రీ కళాభారతి ఆడిటోరియం బొబ్బిలిలో ఆదివారం నిర్వహించడం జరిగింది. సంగీతాలయ నిర్వాహకులు శ్రీమతి వంగపండు సునీత శ్రీమతి మాటూరీ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, విజయనగరం పట్టణాల నుండి స్థానిక విద్యార్థిని విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సభలో పాల్గొన్న అధ్యక్షులు దేవులపల్లి సన్యాసిరావు ముఖ్య అతిధులు శ్రీ కళాభారతి అధ్యక్షులు సిద్ధ సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రావు, ఉపాధ్యక్షులు చెలికాని చెల్లారావు, ప్రముఖ నాయకులు రౌతు రామ్మూర్తి చిన్న వయసు నుండి కర్ణాటక సంగీతం నేర్చుకోవడం అందులో ప్రతిభ సాధించడం ప్రశంసనీయమని అందుకు సహకరించిన ఉపాధ్యాయుల కృషిని అభినందించారు. శాసనసభ్యులు శ్రీ బేబీ నాయన ప్రతిభ పత్రాలు జ్ఞాపకాలు అందజేసి సంగీతానికి సాహిత్యానికి సేవ చేయడానికి శ్రీ కళాభారతి మరియు తాను స్వయంగాను సహకారం అందిస్తామని సభాముఖంగా తెలియజేశారు.

## టీడీపీ మండల క్లస్టర్ ఇన్చార్జ్ గా సాయి



**రామభద్రపురం, జూలై 6 (మేజర్ . న్యూస్:** మండల టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ బూసాయవలస గ్రామానికి చెందిన తొలుగు యువత నాయకుడు గంట సాయికుమార్ను బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయన నియమించారు. ఈయన గత కొన్నేళ్లుగా పార్టీ అభివృద్ధికి, పార్టీ పటిష్టతకు ఎంతగానో కృషి చేస్తున్నారు. దీంతో పార్టీ అధిష్టాన వర్గం ఈయనకు పదవిని అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు అప్పగించిన ఈ పదవిని బాధ్యతతో స్వీకరించి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అలాగే తనకు ఈ పదవిని అప్పగించిన బొబ్బిలి ఎమ్మెల్యే బేబీనాయనకు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. క్లస్టర్ ఇన్చార్జ్ గంట సాయి నియామకంపై జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు మడక తిరుపతినాయుడు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు కర్రోతు తిరుపతిరావు, డీలర్ల సంఘం జిల్లా అధ్యక్షులు చొక్కావు రామారావు, రామభద్రపురం ఎంపీటీసీలు భవిరెడ్డి చంద్ర, వసంతుల తిరుపతిరావు, రొం పల్లి ఎంపీటీసీ భవిరెడ్డి శంకరరావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## అతిథితులకు బొకేలు వద్దు - రైతులు పండించే కాయగూరలు మిన్న



**బొబ్బిలి, జూలై 06: మేజర్ న్యూస్:** పుట్టిన రోజున, పెండ్లి ఫంక్షన్ లలో పూల బొకేలకు బదులు, పండ్లను ఇచ్చే పద్ధతి మొదలు పెట్టకూడదా? ఎందుకంటే ప్రజలు తరచుగా ఇచ్చిన బొకేలను వదిలివేస్తారు. బొకే లు కు అధికం గా పెట్టుబడి పెట్టాలి. అదే కూరగాయల బొకే వంద రూపాయలు ఖర్చు మాత్రమే అవుతుంది. అదే కూరగాయలు, మరోవైపు, తినవచ్చు. గులాబీకి బదులుగా, మీరు జామ, పచ్చి మామిడి, నిమ్మ, ఉసిరి, సపోటా మొదలైన చవకైన కాలానుగుణ పండ్లను కూడా ఇవ్వవచ్చు. బుట్ట పరిమాణాన్ని బడ్జెట్ ప్రకారం సర్దుబాటు చేయవచ్చు. బుట్టను ప్లాస్టిక్‌తో చుట్టే బదులు, మీరు కాటన్ క్లాత్‌ని ఉపయోగించవచ్చు. వివిధ కూరగాయలు చాలా ఖరీదైనవి అయితే, మీరు కేవలం ఒకటి లేదా రెండు ఇవ్వవచ్చు. ఈ మార్పు మన రైతు సోదరులకు కూడా చేయూత నిచ్చినట్లు ఉంటుంది. పాశ్చాత్య ఆచారాలను గుడ్డిగా అనుసరించడం కంటే మన దేశీయ సాంస్కృతిక విధానాలను స్వీకరించడం ఎల్లప్పుడూ మంచిది. ఈ చిన్న సంజ్ఞ మన చిన్న మరియు సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితిని కొంత వరకు మెరుగుపరుస్తుంది చిన్న చిన్న మార్పులు సమాజంలో గణనీయమైన విప్లవాన్ని తీసుకురాగలవు.

## సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి, జూలై 6, మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిపే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) పాల్గొన్నారు. ఈ మేరకు ఆదివారం బొబ్బిలి పట్టణం, 5వ వార్డులో ఇంటింటికీ వెళ్లి ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు ను వివరించారు. అనంతరం బొబ్బిలి పట్టణం 3వ వార్డులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం కలిగిన పిట్టా రమేష్ ఇటీవల అకాల మరణం చెందిన కారణంగా, వారికి పార్టీ తరపున రూ5,00,000/- ల చెక్కును ఎమ్మెల్యే బేబీనాయన అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జులు, బూత్ ఇంచార్జులు, వార్డు కౌన్సిలర్, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బుగత వారి హాఫ్ సారీ కార్యక్రమంలో సిరి సహస్ర (సిరమ్మ)




**విజయనగరం టౌన్, జూలై 06, మేజర్ న్యూస్:** ఆదివారం, భీమిలి నియోజకవర్గం, పద్మనాభం మండలం లోని కృష్ణాపురం గ్రామానికు చెందిన బుగత నారాయణప్పడు, నీలిమ దంపతుల కుమార్తె వి.చాందిని హాఫ్ సారీ కార్యక్రమం కృష్ణా పురం గ్రామం తన స్వగృహం నందు జరిగే కార్యక్రమానికి ఉమ్మడి విజయనగరం జిల్లా పరిషత్ చైర్ పర్సన్, వై.యస్.ఆర్.సి.పి.జిల్లా అధ్యక్షులు మరియు భీమిలి నియోజకవర్గం వై.యస్.ఆర్.సీ.పి సమన్వయకర్త మజ్జి శ్రీనివాస రావు (చిన్న శ్రీను) కుమార్తె చిన్న శ్రీను సోల్జర్స్ అధ్యక్షురాలు సిరి సహస్ర (సిరమ్మ)పాల్గొని వారి కుమార్తె వి.చాందినిని ఆశీర్వదిస్తూ చీర, రవిక, పసుపు, కుంకుమలు అందించారు. ఈ కార్యక్రమంలో మద్ది గ్రామం సర్పంచ్ బుగత సత్యనారాయణ, బోని గ్రామం సర్పంచ్ బోని సన్యాసినాయుడు, కృష్ణాపురం మాజీ సర్పంచ్ బోలి అప్పలనాయుడు, బోలి నారాయణరావు, సోషల్ మీడియా చైతన్య, చిన్న శ్రీను సోల్జర్స్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు



**దత్తిరాజేరు, టౌన్, జూలై 06, మేజర్ న్యూస్:** మండలంలో దత్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం తొలి ఏకాదశి పురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద పండితులు శ్రీమత్ కందాడ హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో వచ్చే శుక్లపక్ష ఏకాదశిని తొలి ఏకాదశిగా దీనినే దేవశయని ఏకాదశి అంటారని, భక్తులకు తెలిపారు. ఈ పర్వదినం నుండి శ్రీమహావిష్ణువు నాలుగు నెలల పాటు యోగ నిద్రలోకి వెళ్లి, కార్తీక మాసంలోని ఏకాదశి రోజున మేల్కొనడం జరుగుతుందని అందుకే ఈ పర్వదినాన్ని శుభప్రదంగా పరిగణిస్తారన్నారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో చుట్టుపక్కల గ్రామాల నుండి భక్తులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మరాజుపేటలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం



అచ్చుతాపురం, జూలై 6, మేజర్‌న్యూస్: ఎలమంచిలి నియోజవర్గంలో అచ్యుతాపురం మండలం తిమ్మరాజుపేట గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు డోర్ టు డోర్ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ పార్లమెంట్ సభ్యులు పప్పల చలపతిరావు ,రాష్ట్ర రహదారులు అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరియు ఎలమంచిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరావు నియోజవర్గ పరిశీలికులు బోండా జగన్నాధం గారు, రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి కర్రీ సాయి కృష్ణ , రాష్ట్ర కార్యదర్శి రా రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మరియు యాదవ్ కార్పొరేషన్ డైరెక్టర్ ధూళి రంగనాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రగడ నాగేశ్వరావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకు సుపరిపాలన అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నారని, గత ఐదు సంవత్సరాలలో జరిగిన విధ్వంసం నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజలను వికాసం వైపు నడిపించాలని చంద్రబాబు నాయుడు ప్రతిరోజు కృషి చేస్తున్నారని, చంద్రబాబు నాయుడుగా ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ఆంధ్రప్రదేశ్ ప్రజలకు అందిస్తామని, ఇప్పటికే తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పెంపు అటువంటి కార్యక్రమాలు ఎన్నో రూపొందించామని, త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ ప్రజలకు మరియు మహిళలకు ఉపయోగపడే ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు అండగా ఉండేందుకు అన్నదాత సుఖీభవ పథకాలను అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర కార్పొరేషన్ డైరెక్టర్ భీమరశెట్టి శ్రీనివాసరావు, మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ దొక్కా నాగభూషణం, తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆడారి మంజు, యువ నాయకులు గొంతిన హరీష్,మండల అధ్యక్షులు పీల తులసీరామ్, మండల ప్రధాన కార్యదర్శి కాంగ్రేగుల అప్పారావు, క్లస్టర్ ఇన్చార్జులు మామిడి శివ అప్పారావు, ఎంగ్రా అప్పలనాయుడు, కొవిరి బంగారయ్య, కర్రీ ఆదిబాబు, ఎంపీటీసీ నీరుకొండ నర్సింగరావు, గ్రామ శాఖ అధ్యక్షులు కర్రీ భద్రరాజు, యూనిట్ ఇంచార్జ్ శివ బాపు నాయుడు, మండల కార్యదర్శి మల్ల చిన్న బాబు, బూత్ ఇంచార్జ్ నాయుడు,కర్రి కుమార్, ఐ టి డి పి వెంకటేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## చింతాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



అచ్చుతాపురం, జూలై 6, మేజర్‌న్యూస్: మండలంలో మదుతూరు గ్రామంలో వెలిసియున్న శ్రీ చింతల్మతల్లిఅమ్మవారినిఅ దర్శించుకున్న యలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మరియు జనసేన పార్టీ ఉత్తరాంధ్ర వ్యవహారాల ఇంచార్జ్ సుందరపు సతీష్ కుమార్ , ఆలయ కమిటీ వారు ఆహ్వానించి అర్చకులుచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి నాయకులు తదిరులు పాల్గొన్నారు..

## పెంపుడు జంతువులుకు విధిగా టీకాలు వేయించాలి

### : వైద్యాధికారిణి బాల తేజ



రావికమతం, జూలై 6, మేజర్‌న్యూస్: పెంపుడు జంతువులకు విధిగా టీకాలు వేయించాలని వైద్యాధికారిణి బాల తేజ పిలుపునిచ్చారు. ప్రపంచ జంతు సంకర్మిత వ్యాధుల దినోత్సవం సందర్భంగా ఆదివారం ఆమె కొత్తకోటలో పెంపుడు కుక్కలకు టీకాలు వేశారు. సందర్భంగా మాట్లాడుతూ సాదు జంతువులు, జంతువులు, పక్షులు పెంచుతున్న యజమానులును కరవడం వలన వివిధ రకాల ప్రాణాధిక వ్యాధులకు గురై మరణిస్తున్నారని సర్వేలో వెల్లడి అయిందన్నారు. ఈ కారణంగా యక జూలై 6 న పెంపుడు జంతువులు వలన మనుషులకు సోకే వ్యాధుల గురించి అవగాహన కల్పించుతున్నామన్నారు.

## గాజువాక పోలీస్ స్టేషన్‌కు

# గణే-శా!!!

### సూర్య కథనాలకు నగర పోలీస్ కమిషనర్ స్పందన



సూర్య ఎఫెక్ట్

గాజువాక, జూలై 6 మేజర్ న్యూస్ గాజువాకలో భారీ ఎత్తున వినాయకుని విగ్రహాలు పెడుతున్నామంటూ ప్రచారం చేసుకుని భక్తులను దోపిడీ చేస్తున్న నిర్వాహకులకు పోలీసులు అడ్డుకట్ట వేయనున్నారు. గణనాధునికి జై జై!! దోపిడీకి సై సై!!, వినాయకుని పేరుతో వ్యాపారం, దోపిడీకి సిద్ధం గణేశా... ప్రభుత్వ శాఖల వైఫల్యం అని సూర్య పత్రికలో ఈనెల 2, 3, 5 తేదీల్లో వరుస కథనాలు వచ్చిన విషయం పాఠకులు, భక్తులకు తెలిసిందే. ఈ కథనాలకు నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చీ తక్షణమే స్పందించారు. నిర్వాహకులపై తగు చర్యలు తీసుకోవాలని గాజువాక పోలీసులకు ఆదేశాలు జారీ చేశారని తెలియ వచ్చింది. ఈ విషయమై గాజువాక శాంతిభద్రతల సీఐ పార్థసారథిని సూర్య ప్రతినిధి వివరణ కోరారు. ఆయన స్పందిస్తూ నిర్వాహకులను పిలిపించి విచారించనున్నట్లు తెలిపారు.

## "ప్రపంచ జూనోసిస్-డే" సందర్భంగా పెంపుడు కుక్కలకు ఉచిత టీకాలు



సబ్బవరం, జూలై 6, మేజర్‌సూర్య: సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో పశువైద్య ఆసుపత్రి లో డా. కే .ఉషా కుమారి పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జంతువుల నుండి మనుషులకి సంక్రమించే అతి ప్రమాదకరమైన రాబిస్ వ్యాధి నిరోధక ఉచిత టీకాల కార్యక్రమాన్ని సబ్బవరం గ్రామంలో పశువైద్య శాల లో నిర్వహించారు. సబ్బవరం గ్రామంలో ఎక్కువగా పెంపుడు కుక్కలను తీసుకువచ్చి టీకాలు వేయించారు. టీకా ద్వారా రాబిస్ వ్యాధి రాకుండా ఉంటుంది. అంతేకాకుండా ఆరిపాక, అంతకాపల్లి, గుల్లేపల్లి గ్రామాల్లో పశు వైద్య శాల నిర్వహించి పెంపుడు కుక్కలకు టీకాలు వేయడం జరిగింది..

## జిల్లా పర్యటనకు మంత్రి కొలుసు పార్థసారథి

- మాడుగులలో డిసిసిబి రుణాల పంపిణీ
- సత్యవరం గ్రామంలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొననున్న మంత్రి

అనకాపల్లి ప్రతినిధి, జూలై 6, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గృహనిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి సోమవారం జిల్లాలో పర్యటించనున్నారు.ఆయన ఉదయం 8.50 గంటలకు విశాఖపట్నం ఎయిర్పోర్ట్ చేరుకొని, నోవాటెల్ హోటల్‌లో స్వల్ప విశ్రాంతి తీసుకుంటారు. అనంతరం, ఉదయం 11.00 గంటలకు మాడుగులకు చేరుకొని అక్కడ టి.టి.డి కళ్యాణ మండపంలో నిర్వహించనున్న డిసిసిబి రుణాల పంపిణీ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తితో కలిసి పాల్గొంటారు. మధ్యాహ్న భోజనానంతరం, 2.30 గంటల నుంచి సాయంత్రం 5.00 గంటల వరకు, మాడుగుల మండలం సత్యవరం గ్రామంలో జరుగనున్న "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో పాల్గొంటారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలను అవగాహన కల్పించనున్నట్లు సమాచారం. అనంతరం, మంత్రి రాత్రికి విశాఖపట్నం తిరిగి చేరుకోనున్నారు.

## శ్రీ బాబు జగజీవన్ రామ్ వర్ధంతి నివాళులర్పించిన కేకే రాజు



అక్కయ్యపాలెం, జూలై 6, మేజర్‌న్యూస్: శ్రీ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ఆదివారం విశాఖ ఉత్తర నియోజకవర్గం 47వార్డు కప్పరాడలో మాజీ ఉప ప్రధానమంత్రి శ్రీ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన వైస్సార్సీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు,విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె రాజు ఈ కార్యక్రమంలో 47 వవార్డు అధ్యక్షుడు కుందిరి సుకుమార్ ,విశాఖ ఉత్తర నియోజకవర్గ సెల్ విభాగం అధ్యక్షుడు లక్ష్మణ్ ( జాయ్) నాయకులు గారా కృప, బంగారి సురేష్, చందు, అనిల్, నాగరాజు, రమేష్, సాయి, సురేష్,రవీంద్ర, ఫిలిప్స్,గంగరాజు , రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

## - అనుబంధ సంఘాలకు తమ్మినేని పిలుపు



**ఆమదాలవలస, జూలై 6, మేజర్‌న్యూస్:** రానున్న ఎన్నికల్లో వైసిపి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఇటీవల నూతనంగా ఎన్నికైన అనుబంధ సంఘాల నాయకులకు మాజీ స్పీకర్, రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం పిలుపునిచ్చారు. ఆమదాలవలస పట్టణంలో గల తన కార్యాలయం వద్ద శనివారం పార్టీ అనుబంధ, మండల స్థాయి, జిల్లా స్థాయి సంఘాల నాయకులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేసి సన్మానించారు. నియోజకవర్గానికి చెందిన పార్టీ అనుబంధ సంఘాల నేతలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా తమ్మినేని మాట్లాడుతూ ప్రజలను హింసించేలా కూటమి ప్రభుత్వం పరిపాలనను సాగిస్తుందని మండిపడ్డారు. పాలక పక్షంలో ఉండే లోపాలను ఎత్తిచూపుతూ ప్రజల్లో, చైతన్యవంతం తీసుకురావాలని కోరారు. ప్రతిపక్ష పార్టీల నేతలను, కార్యకర్తలను వేధింపులే లక్ష్యంగా, కూటమి నాయకులు చట్టాలను ఉల్లంఘించడం సరికాదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో ప్రభుత్వంలో పనిచేయటానికి పలువురు ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు ఆసక్తి చూపటం లేదన్నారు. కొందరు విఆర్ఎస్ కు దరఖాస్తు చేసుకుంటే, మరికొందరు కేంద్ర సర్వీసులకు వలస వెళ్లిపోవడం వంటి సంఘటనలు చూస్తుంటే, ప్రభుత్వ లోపాలు స్పష్టం అవు తున్నాయన్నారు. ఈ నేపథ్యంలో జగన్ ప్రభుత్వ పాలనకు, ప్రస్తుత కూటమి ప్రభుత్వ పాలనకు మధ్య తేడాను ఎత్తిచూపుతూ ప్రజల్లో చైతన్యవంతమైన స్ఫూర్తిని నింపాలని పిలుపు నిచ్చారు. వైసిపి యువజన నాయకుడు తమ్మినేని చిరంజీవి నాగ్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైయస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేయటమే లక్ష్యంగా పార్టీ క్యాడర్ సమాయత్తం అయ్యేలా, అనుబంధ సంఘ నేతలు పనిచేయాలని కోరారు. అప్పటివరకు బాధ్యతగల ప్రతిపక్షంగా ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక చర్యలను ఎత్తిచూపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి కిల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజల తరపున ప్రజా పోరాటాలుకు సిద్ధం కావలసిన సమయం ఆసన్నమైందన్నారు. జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు మాట్లాడుతూ ప్రభుత్వ లోపాలను ఎత్తిచూపటమే లక్ష్యంగా, శ్రేణులు బాధ్యతగల ప్రతిపక్షంగా పనిచేయలన్నారు. రానున్న రోజుల్లో అన్ని వర్గాల ప్రజలకు భరోసా ఇచ్చేలా ఐక్యతతో పని చేయాలని కోరారు. కళింగ సంఘం నాయకులు దుంపల లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు కింజరాపు సురేష్,బూర్జ ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు,గుమ్మడి రాంబాబు బి.నారాయణరావు, జల్లు బలరాం నాయుడు,ముత్త విజయ్, చంద్రశేఖర్, బాడన సునీల్, పప్పల రమేష్, బోర నర్సు నాయుడు తదితర వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు శ్రీనివాసాచార్యులపేటలో ఎమ్మెల్యే రవికుమార్ పర్యటన

**ఆమదాలవలస, జూలై 6, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస ఎమ్మెల్యే, పియుసి చైర్మన్ కూన రవికుమార్ సోమవారం ఆమదాలవలస మండలం శ్రీనివాసాచార్యులపేటలో పర్యటిస్తారని సర్పంచ్ బొడ్డేపల్లి గౌరీపతి ఆదివారం ప్రకటనలో తెలిపారు. శ్రీనివాసచార్యులపేటలో ఉదయం 10 గంటలకు రైతులకు పశువుల దాణా పంపిణీ చేస్తారు. అనంతరం ఇటీవల ఉపాధి హామీ పథకం ద్వారా నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభిస్తారు. అదే గ్రామంలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి అభివృద్ధిని వివరిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

# సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం

## - కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం




**ఆమదాలవలస, జూలై 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యపడుతుందని పియుసి చైర్మన్, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస మునిసిపాలిటీ వెంగళరావు కాలనీలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమాన్ని ఆదివారం మాజీ కౌన్సిలర్ రెడ్డి గౌరీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ఏడాదిలో కూటమి ప్రభుత్వ పాలనలో చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వం ద్వారా లబ్ధిదారులు పొందుతున్న సేవలపై అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికి సూపర్ సిక్స్ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పరిపాలనలో ప్రజలందరికీ సమన్యాయం అందుతుందని వివరించారు. గత వైకాపా పాలనలో రాష్ట్రం అప్పులపాలు కావడంతో వాటిని సరి చేస్తూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందన్నారు. వృద్ధులకు ఆసరాగా నిలిచేందుకు ఎన్నికల్లో గెలిచిన వెంటనే పింఛన్ ను పెంపుదల చేసి ఇంటి వద్దకే అందించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం తల్లికి వందనం, దీపం -2, పింఛన్ పెంపుదల పథకాలను ప్రజలకు అందించామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సమర్థవంతమైన పరిపాలన అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, టిడిపి నాయకులు మొదలవలస రమేష్, రెడ్డి రాంబాబు, తమ్మినేని విద్యాసాగర్, సంపద రావు మురళి, ఎన్ని శ్రీదేవి, కింజరాపు సుప్రియ, బోయిన సునీత, తదితరులు పాల్గొన్నారు.

## పాడి రైతు సంక్షేమానికి ప్రభుత్వం చేయూత



**ఆమదాలవలస, జూలై 6, మేజర్‌న్యూస్:** పాడి రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. ఆమదాలవలస పట్టణంలో పశు వైద్య కేంద్రంలో రైతులకు సబ్సిడీపై పశువుల దాణాను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి సబ్సిడీపై రైతులకు దాణా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. పాడి పరిశ్రమను అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం రైతులకు ఆర్థిక చేయూతను ఇస్తుందన్నారు. రైతులు వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో దాన పేరుతో కోట్లాది రూపాయలను పశుసంవర్ధక శాఖ మంత్రిగా పనిచేసిన వ్యక్తి దోచుకున్నారని ఆరోపించారు. వైసిపి పాలన అంతా దోచుకోవడమే లక్ష్యంగా రైతుల పేరుతో పథకాలను ఏర్పాటు చేసి నిలువ నా మోసం చేశారని తెలిపారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడి జి.నారాయణరావు, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తమ్మినేని గీత, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ డాక్టర్ చాపర సుధాకర్, టిడిపి పట్టణ అధ్యక్షుడు సంపదరావు మురళి, టిడిపి సీనియర్ నాయకులు తమ్మినేని విద్యాసాగర్, కూన ఆంజనేయులు, కొర్లకోట ఎంపిటిసి అన్నెపు భాస్కరరావు, పాతిన రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# వీడని చెత్త డంపింగ్ యార్డ్ కష్టాలు

**పాతపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** ఇందిరమ్మ కాలనీ వాసులకు డంపింగ్ యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి : సీనియర్ నాయకులు డా"షణ్ముఖరావు. షిరిడీ సాయి నగర్లో కాలువలు నిర్మాణం చేపట్టాలి. శుభోదయం కార్యక్రమంలో డా"రేగేటి షణ్ముఖరావు. పాతపట్నం మేజర్ పంచాయతీలో ఇందిరమ్మ కాలనీ, శిరిడి సాయి నగర్ వీధులలో శుభోదయం కార్యక్రమం చేపట్టిన డాక్టర్ రేగేటి షణ్ముఖరావు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇందిరమ్మ కాలనీ వాసులు సీనియర్ నాయకులు షణ్ముఖరావు కు తమ సమస్యలపై ఆవేదన వ్యక్తం చేస్తూ మమ్మల్ని ఎవరూ పట్టించుకోవడం లేదు అని అన్నారు, వారికి ఎన్నో ఏళ్ల తరబడి డంపింగ్ యార్డ్ కష్టాలు తీరనివని, వారికి దగ్గరలోనే డంపింగ్ యార్డ్ ఉండడం వల్ల పలు వ్యాధులకు గురవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.. అదేవిధంగా పలు గ్రామాలకు ప్రధాన రహదారి అని డంపింగ్ యార్డ్ వద్ద పశువులు జంతువులు రావడంతో పలు ప్రమాదాలు గురవుతున్నారని, ఎన్నో ప్రాణాలు కూడా కోల్పోతున్నారని వాపోయారు. అలాగే మోడల్ స్కూల్, రైల్వే స్టేషన్, జగనన్న కాలనీ కి వెళ్లేందుకు ఇంద్రమ్మ కాలనీ రోడ్డె ప్రధాన రహదారి అని, రోడ్డుపైనే కరెంటు పోల్లు ఉండడంతో రోడ్డు వెడల్పు లేకపోవడంతో ఎంతోమంది పిల్లలు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. అలాగే ముఖ్యంగా కాలువలు పారిశుద్ధ్యం లేకపోవడంతో చిన్న పిల్లలు మరియు పెద్దలు పలు వ్యాధులకు గురవుతున్నామని తెలియజేశారు.. వారి కష్టాలు అధికారులు గానీ నాయకులు గానీ పట్టించుకోవడంతో చాలా ఇబ్బందులకు గురవుతున్నామని షణ్ముఖరావుకు విన్నవించారు.. వారి సమస్యల పట్ల డాక్టర్ రేగేటి షణ్ముఖరావు అధికారులు దృష్టికి తీసుకెళ్లి



పరిష్కారం జరిగే విధంగా ప్రయత్నిస్తారని హామీ ఇచ్చారు. అలాగే శిరిడి సాయి నగర్ లో ముఖ్యంగా కాలువలు నిర్మించే విధంగా అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం జరిగే విధంగా చేసి చూపిస్తానని డాక్టర్ రేగేట్ షణ్ముఖరావు తెలిపారు. కార్యక్రమంలో ఆయనతోపాటు విశ్రాంతి ఎస్.ఐ కంబాల శివాజీ రెడ్డి, సింగపురం మురళి, ఉత్తరాంధ్ర హ్యూమన్ రైట్స్ చైర్మన్ మంగి రామారావు,శాసన పూర్ మహేశ్వరరావు, వార్డ్ మెంబర్ గంటేడి రాము చిన్నారావు,యడ్ల గోవిందరావు,తాడేల సంతోష్,దూసి శంకర్రావు, కన్నబాబు, పొట్నూరు శివ, శ్రీనివాస్ బెహరా, సింహాచలం,లింగు మహంతి శ్రీను,చీకటి ఢిల్లీ,బీసెట్టి తిరుపతిరావు, సంతోష్,గౌరీ శంకర్, మాసభక్తుల శ్రీను వివి కుమార్,బోయిన భాస్కరరావు,దువ్వరి కామేశ్వరరావు,నూలు సోమేశ్వరరావు, జానం కేశవరావు, పొట్నూరు భాస్కరరావు,పల్లి కూర్మారావుతో పాటు పలువురు ముఖ్య నాయకులు,విశ్రాంతి ఉద్యోగులు పాల్గొన్నారు.

## చింతపల్లి రామాలయంలో గురు పౌర్ణమి పూజలు



**చింతపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** చింతపల్లి ఏజెన్సీ లో వివిధ ఆలయాల్లో తొలి ఏకాదశి, గురు పౌర్ణమి పూజలను భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు తొలి ఏకాదశి, గురుపౌర్ణమిని పురస్కరించుకొని, ఆదివారం ఏజెన్సీలోని వివిధ ఆలయాల వద్ద భక్తుల రద్దీ కనిపించింది. ఈ క్రమంలో భక్తులు ఉపవాస దీక్షలు ఆచరించడమే కాకుం డా తెల్లవారుజాము నుంచి ఆలయాల వద్దకు చేరుకున్న భక్తులుభక్తి శ్రద్ధలతో పూజా కార్య క్రమాలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలో ఉన్న రామాలయానికి భక్తులు పోటెత్తారు. అధిక సంఖ్యలో చేరిన భక్తులు పూజా కార్య క్రమాలను భక్తిశ్రద్ధలతో ఘనం గా నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తొలి ఏకాదశి రోజున అనంతుని సన్నిధికి పోటెత్తిన భక్తులు



**పద్మనాభం, జులై 6, మేజర్‌న్యూస్:** పద్మనాభం మండలం లో కొలువైయున్నటువంటి శ్రీ అనంతపద్మనాభ స్వామి కొండపై తొలి ఏకాదశి పురస్కరించుకొని చుట్టుపక్కల గ్రామాలనుంచే కాక ఇతర మండలాల నుంచి కూడా భక్తులు లు పోటెత్తారు .కొండపై ఘాట్ రోడ్డు నిర్మాణం పూర్తయిన తర్వాత భక్తులు తాకిడి ఎక్కువైందని పండితులు,ఆలయ సిబ్బంది తెలిపారు. తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ అనంత పద్మనాభ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇదిలా ఉండగా భక్తుల సౌకర్యార్థం కొండపై కనీస సౌకర్యాలను కూడా ఏర్పాటు చేయలేదని, స్వామివారి దర్శనం నిమిత్తం టికెట్ కూడా కలెక్ట్ చేశారని భక్తులు వాపోతున్నారు. టికెట్ తియ్యాలా అని భక్తులు ప్రశ్నించగా స్వామివారి నైవేద్యం కోసం టికెట్ 20 రూపాయలు వసూలు చేస్తున్నామని సిబ్బంది తెలిపారు. అయితే రాబోయే రోజుల్లోనైనా అధికారులు భక్తుల సౌకర్యార్థం కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని వాపోయారు.

## శేష పాన్పు అవతారంలో జగన్నాథ స్వామి



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** జగన్నాథ స్వామి రథయాత్ర మహోత్సవాల్లో భాగంగా టర్నర్ సత్రంలోని స్వామివారు శేష పాన్పు అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి సౌకర్యం కలగకుండా దేవస్థాన అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. మధ్యాహ్నం 1000 మంది భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## వెంకటేశ్వర స్వామి ఆలయంలో లక్ష తులసి పూజ





**భీమునిపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** భీమిలి శ్రీ ఐశ్వర్య వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో ఆశాడ శుద్ధ ఏకాదశి ( తొలి ఏకాదశి ) పర్వ దినం సందర్భముగా ఆదివారం ఉదయం 10 గంటల నుండి 12:30 ని వరకు శ్రీ వారికి లక్ష తులసి పూజ వైభవముగా జరిగినది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ ధర్మ కర్తలు కలిగొట్ల కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, శ్రీ కిషోర్ వారి బృంద పర్య వేక్షణలో జరుగగా, ఆలయ ట్రస్తీస్ కలిగొట్ల శ్రీరామ చంద్ర మూర్తి, కలిగొట్ల సూర్య నారాయణ మూర్తి, కలిగొట్ల భానోజీ, కలిగొట్ల శ్రీనివాసరావు, వి. బంగారు రాజు, హరినాధ్ రెడ్డి వారి ఆధ్వర్యంలో వైభవముగా జరిగినవి. భీమిలి కృష్ణా కాలనీ కొండపై ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆశాడ శుద్ధ ఏకాదశి ( తొలి ఏకాదశి ) సందర్భముగా ఆదివారం ఉదయం 10:30 గ కు శ్రీ స్వామి వారికి లక్ష తులసి పూజ విశేషంగా జరిగినది. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ జరిగినది. ఈ కార్యక్రమం ఆలయ అర్చకులు అప్పలచార్యుల వారి బృందం పర్య వేక్షణలో జరుగగా, ఆలయ సంక్షేమ సంఘ సభ్యుల ఆధ్వర్యంలో వైభవం గా జరిగినది.

## హైడ్రో పవర్ ప్రాజెక్టు 51 జీ ఓ ఉత్తర్వులు – రద్దు చేయాలి

### ఆదివాసీ గిరిజన సంఘం ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ



**డుంబ్రిగుడ, జూలై 6, మేజర్‌న్యూస్:** హైడ్రో పవర్ ప్రాజెక్ట్ అనుమతులు రద్దు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సూర్యనారాయణ డిమాండ్ చేశారు.మండలంలోని కాంద్రుం పంచాయతీ జాకరావలస గ్రామంలో గిరిజన సంఘం ఆధ్వర్యంలో 51 జీ ఓ ఉత్తర్వులు అనుమతులు రద్దు చేయాలని జీ ఓ కాపీ దగ్దం చేశారు. ఈ సందర్భంగాఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టి.సూర్యనారాయణ మాట్లాడుతూ ఏజెన్సీ అల్లూరి సీతారామరాజు జిల్లా అనంతగిరి మండలం పెద్దకోట గ్రామ పంచాయతీలో ఆదానీ కంపెనీ హైడ్రో పవర్ ప్రాజెక్టుకు పెసా గ్రామ సభకు సంప్రదించకుండా ఏక పక్షంగా అనుమతులు జారీ చేస్తూ జీఓ నెం.51 ఉత్తర్వులు రాష్ట్ర ప్రభుత్వం జారి చేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెం 51 తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లేని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు,కె రామచందర్ వి రాజు,కె భాస్కర్రావు, కె జగత్, కె రుకుదార్ ,తదితరులు పాల్గొన్నారు.

## శేష పాన్పుపై దర్శనమిచ్చిన జగన్నాథుడు!



**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** శ్రీ జగన్నాథ స్వామి వారి రథయాత్ర మహోత్సవాలలో భాగంగా ఆదివారం తొలి ఏకాదశి పర్వదినం నాడు స్వామి వారు శేష పాన్పు పై కొలువుదీరి భక్తులందరికీ దర్శనమిచ్చారు. తొలి ఏకాదశి పైగా సెలవ కావడంతో భక్తులు ఉదయం నుండే స్వామివారిని దర్శించుకునేందుకు క్యూ లైన్లలో బారులు తీరారు. మధ్యాహ్నం 1400 మందికి అన్న ప్రసాద వితరణ జరిగింది. సాయంత్రం బి మౌనిక ఆధ్వర్యంలో చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఏర్పాటు చేసారు. రేపు ఉదయం 9:30 గంటలకు బలభద్ర సుభద్ర సమేత జగన్నాథ స్వామి వారిని రథం మీద వేంచేసి భక్తులకు దర్శనాలు కల్పిస్తారు. సాయంత్రం 5 గంటలకు దక్షిణ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ వంశీ కృష్ణ శ్రీనివాస్ గారిచే తిరుగు రథయాత్ర ప్రారంభవుతుంది.

# టిడిపిలో వర్గ విభేదాలు సృష్టిస్తున్న నియోజకవర్గ పరిశీలకులు

- మండల పార్టీ ఎన్నిక పాడేరులో నిర్వహించడం బాధాకరం
- టిడిపి మాజీ మండల అధ్యక్షుడు సత్యనారాయణ



**చింతపల్లి, జూలై 6, మేజర్‌న్యూస్:** పాడేరు నియోజకవర్గం టిడిపి పరిశీలకులు వ్యవహరిస్తున్న తీరు వర్గ విభేదాలను సృష్టించే విధంగా ఉందని చింతపల్లి మాజీ మండలా ధ్యక్షుడు బేరా సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండల కేంద్రాల్లో టిడిపి సీనియర్ నాయకులు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా టిడిపి మాజీ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, గ్రామ కమిటీ నుంచి మండల కమిటీ ఎన్నికల వరకు పరిశీలకులు కేవలం ఒక వర్గానికి మాత్రమే పదవులు కట్టబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండల కేంద్రం లో నిర్వ హించాల్సిన మండల కమిటీని పాడేరులో నిర్వహించాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. మండలానికి చెందిన కార్యకర్తలు నాయకులు ఏకాభిప్రాయంతో ఎన్ను కోవాల్సిన మండల కమిటీని పాడేరులో నియోజకవర్గ పరిశీలకులు బుద్ధ నాగ జగదీష్ ఒక వర్గానికి చెందిన వ్యక్తులకే పదవులు కేటాయించడం బాధాకరమన్నారు. నియోజకవర్గం లో పరిశీలకుల చర్యల వల్ల పార్టీ బలహీన పడుతుందని వర్గ విభే దాలు పెరుగుతాయని ఆవేదన వ్యక్తం చేశారు.చింతపల్లి మండలం లో సమర్ధవంతమైన నాయకులు ఉన్నప్పటికీ గత ఐదేళ్లు పనిచేసిన వ్యక్తికే మళ్లీ అధ్యక్ష పదవి కట్ట బెట్టడం దురదృష్టకరమన్నారు. నియోజకవర్గం మండల పరిశీలకుల తీరుపై రాష్ట్ర అధినాయ కత్వానికి ఫిర్యాదు చేస్తామన్నారు. పార్టీని ఏకతాటిపై నడిపించాల్సిన పరిశీలకులు వివక్షత చూపడం బాధాకరమని, ఆయన వ్యవ హరించిన తీరు ను తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. చింతపల్లి మండలానికి కార్యకర్తలు నాయకుల సమక్షంలో నూతన కమిటీ నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో టిడిపి మండల మాజీ ఉపాధ్యక్షుడు కిముడు లక్ష్మయ్య, పార్టీ సీనియర్ నాయకులు బండి రమణ, గెమ్మెలి దేవుడు బాబు, గడుతూరి రాజా రావు, బాలకృష్ణ, బుజ్జి బాబు, సత్యనారాయణ, పూజారి నారాయణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు మోసాలను ప్రజలకు తెలియజేద్దాం

## - 9న పలాసలో బాబు షూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమం విజయవంతం చేయాలి
## - వైయస్సార్సీపి పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి పిలుపు



**పలాస, జూలై 6, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదికావస్తున్న గాని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా,ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న తీరుకు నిరసనగా వైఎస్ఆర్ సిపి అధిష్టానం పిలుపుమేర ఈనెల 9వ తేదీన 'బాబు షూరిటీ మోసం గ్యారంటీ ' పేరిట పలాస లో గల వైఎస్ఆర్ సిపి కార్యాలయం ప్రగతి భవన్ వద్ద నియోజవర్గ స్థాయి సమావేశం రాష్ట్ర మాజీ మంత్రి,డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని వైఎస్ఆర్ సిపి శ్రేణులు విజయవంతం చేయాలని వైయస్ఆర్ సీపీ పలాస పట్టణ అధ్యక్షులు శిష్టు గోపి పిలుపునిచ్చారు.ఆదివారం పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో 9వ తేదీన జరగనున్న విస్తృతస్థాయి సమావేశానికి క్షేత్రస్థాయి నుంచే వైసీపీ క్యాడర్ ను సమీకరణలో భాగంగా వివిధ వార్డుల్లో ఆయన వైసిపి నేతలను,కార్యకర్తలను కలిసే కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా గోపి మాట్లాడుతూ..బాబు షూరిటీ.. మోసం గ్యారెంటీ అన్నట్లుగా సాగుతున్న కూటమి ప్రభుత్వం ఏడాది మోసపూరిత పాలనను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు వైసీపీ శ్రేణులు సిద్ధం కావాలన్నారు.ఎన్నికల ముందు కూటమి నేతలు ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ పేరుతో సంక్షేమం అందిస్తామంటూ బాండ్లు పంపిణీ చేసి ప్రజల్ని నిలువునా మోసం చేశారని ఆయన మండిపడ్డారు.అధికారమే పరమావధి అన్నట్లుగా ఇష్టానుసారంగా హామీలు గుప్పించి ప్రజల్ని నిట్ట నిలువునా మోసం చేశారని,ఈ విషయం ప్రజలకు కూడా అర్థమైందని ఆయన స్పష్టం చేశారు.అందుకే వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి పిలుపుమేర ఈనెల 9వ తేదీన పలాస లో జరిగే విస్తృతస్థాయి సమావేశం స్థానిక కాశీబుగ్గలోనే కెవిఆర్ ఫంక్షన్ హాల్ నందు నిర్వహించబడునని,ఈ సమావేశానికి వైఎస్ఆర్సిపి జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్,శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజవర్గ సమన్వయకర్త తమ్మినేని సీతారాం,జిల్లా పరిశీలకులు ఎమ్మెల్సీ కుంభ రవిబాబు,డాక్టర్ సీదిరి అప్పలరాజు హాజరుకానున్నారని తెలిపారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు,వైయస్సార్సీపి శ్రేణులు,వివిధ స్థాయిలో ఉన్న ప్రజా ప్రతినిధులు పాల్గొవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు వైయస్సార్ పార్టీ పలాస పట్టణ ఉపాధ్యక్షులు నర్తు వెంకటరమణ యాదవ్,రెండవ వార్డ్ కౌన్సిలర్ ప్రతినిధి బడగల సుజాత బాలయ్య, వైసీపీ నేతలు కో ఆప్షన్ సభ్యులు బమ్మిడి సంతోష్,ఒకటవ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి దున్న నిర్మల సత్యం,కౌన్సిలర్ బోర చంద్రకళ,వైసీపీ నేతలు వల్లభ వైకుంఠరావు, బిరాటి వల్లభరావు,కింతల శివయ్య మాస్టర్, కిషోర్,తామర సంతోష్,దున్న చంటి,స్థానిక మొగిలిపాడు వైయస్సార్సీపి నేతలు మరియు వివిధ వార్డుల నుంచి వచ్చిన వైఎస్ఆర్సిపి నేతలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి





**టెక్కలి, జూలై 6, మేజర్‌న్యూస్:** భారతీయ జనతా యువ మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు బూరె నరేంద్ర చక్రవర్తి అధ్యక్షతన ప్రముఖ జాతీయ వాది, మాజీ కేంద్ర మంత్రివర్యులు, భారతీయ జన సంఘ్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు స్ఫూర్తి ప్రదాత అయిన డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతి సందర్భంగా 119 పోలింగ్ బూతులో ఆ మహనీయుడికి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోధీ సేవా, సుపరిపాలన, ప్రజల సంక్షేమ ధ్యేయంగా 11 సంవత్సరాల పరిపాలన పూర్తి అయిన సందర్భంగా ప్రతి పోలింగ్ బూతులలో నరేంద్ర మోధీ చేసిన అభివృద్ధి, పేదల సంక్షేమ పనుల కరపత్రాలను ఇంటింటికి పంచె కార్యక్రమములో భాగంగా ఈ రోజు పోలింగ్ బూత్ నంబర్ 119 కేంద్రంగా కరపత్రాల పంపిణీ ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ,ఎస్టి మోర్చా శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు జన్ని పరమేష్, , టెక్కలి మండల కో కన్వీనర్ నడుపూరి లక్ష్మీనారాయణ, మండల ఉపాధ్యక్షులు పిట్ట రాము, అనిల్, మంటూ, అరవింద్ సతీష్, క్యాదర్, రాము, ప్రశాంత్, సునీల్, పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు



**పలాస, జూలై 6, మేజర్‌న్యూస్:** జన సంఘ్ పార్టీ వ్యవస్థాపకులు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు ఆదివారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ కాశీబుగ్గ డెంకి వీధి(కోవెల వీధిలో)ఆయన చిత్రపటానికి జిల్లా బిజెపి కార్యదర్శి పాలవలస వైకుంఠ రావు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టరు శ్యాంప్రసాద్ ముఖర్జీ అఖండ భారతమే ఆదర్శంగా ఈ దేశ ప్రజలు సంఘటితమే సిద్ధాంతంగా పని చేసిన కర్మ శీలి అని అన్నారు.సాంస్కృతిక ఆర్థిక జాతీయ వాదమే పునాదిగా,భారతీయ సనాతన ధర్మ రక్షణే ధ్యేయంగా ఉండాలని భారతీయ జనసంఘ్ పార్టీ ని స్థాపించిన మార్గదర్శి అని కొనియాడారు.స్వతంత్ర భారత రాజకీయాలలో సిద్ధాంత రహిత రాజకీయాలు చేసిన మహెూన్నతుడు డాక్టర్ శ్యాంప్రసాద్ ముఖర్జీ 1901 జూలై 6న అశుతోష్ ముఖర్జీ,రాణి జోగమయా దేవి దంపతులకు జన్మించారు.అసామాన్యమైన మేధా శక్తి,తెలివి తేటలు ఆయనకు దైవం ఇచ్చిన వరం అని అన్నారు.ఏకాదశి పుణ్య తిథి రోజున ముఖర్జీ జయంతి జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో మహిళా కార్యకర్తలు పాలవలస పద్మావతి, భూరగాపు గజలక్ష్మి,పొందర పుణ్యవతి,తెలకల కృష్ణా రావు,పొందర శిరి,పొందర రాధ,టి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్ కూటమి
### తెలుగుదేశం జిల్లా అధ్యక్షులు కలమట



**కొత్తూరు, జులై 6, మేజర్‌న్యూస్:** ప్రజల సంక్షేమం, అభివృద్ధి కి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు కలమట వెంకటరమణ అన్నారు. సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా తన స్వగ్రామమైన మాతల లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రచారంలో ప్రజల సమస్యలు అడిగి తెలుసుకొన్నారు.అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని కలమట అన్నారు.నవ్యాంధ్ర ప్రదేశ్ నిర్మాణ మే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తున్నారని ఆయన అన్నారు. విశాఖపట్నానికి సాఫ్ట్ వేర్ కంపెనీలు తీసుకొని రావ డానికి కృషి చేస్తున్నారని, ఇప్పటికే పలు కంపెనీలు విశాఖకు తరలి వచ్చాయని అన్నారు. వైకాపా నేతలు తమ స్వార్ధ ప్రయోజనాల కోసం తప్పుడు ప్రచారం చేసి లబ్ది పొందాలని చూస్తున్నారని, ఆయన దుయ్యబట్టారు. వైకాపా ఆరోపణలు కూటమి నేతలు , కార్యకర్తలు త్రిప్పి కొట్టాలని కలమట పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేరనేర్చినందుకే సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ప్రజల మధ్యకు ధైర్యంగా వెళు న్నామని ఆయన అన్నారు.

## పలువుర్ని పరామర్శించిన లోతుగెడ్డ



**కొత్తూరు, జులై 6, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలంలో పలువుర్ని మండల పరిషత్ నేత లోతుగెడ్డ పరామర్శించారు.మెట్టూరు సర్పంచ్ ప్రతినిధి ఉపసర్పంచ్ మొజ్జాడ చక్రపాణి మృతి చెందడం తో మండల పరిషత్ నేత యల్ తులసీ వర ప్రసాదరావు మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని అన్నారు.మృతి కి గల కారణాలు అడిగి తెలుసు కొన్నారు.మెట్టూరు బిట్ 3లో నివాసముంటున్న కొత్తూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ యం వై గోవిందరావు మాతృ మూర్తి మృతి చెందడం తో వారి ఇంటికి లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు పరామర్శించారు. ఎస్ కుటుంబం తో ఉన్న పరిచయాన్ని గుర్తు చేసుకొన్నారు. అదేవిధంగా ఆకుల తంపర గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు పసల శ్యామ్యూల్ సోదరుడు రామారవు ఇటీవల మృతి చెందడం తో ఆకులతంపర వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. కర్లెమ్మ గ్రామానికి చెందిన పెదకోట గౌరేసు భార్య చనిపోవడం తో ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన తో పాటు మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు,బిసి సెల్ మండల అధ్యక్షులు కోయిలాపు సంజీవరావు,కర్లెమ్మ నీటి సంఘం అధ్యక్షులు బోర శ్రీరాములు, పడాల వెంకట కృష్ణ ,టోంపల వెంకట రావు తదితరులు ఉన్నారు.

## గోపాల్ నగర్ శ్రీకృష్ణుని ఆలయంలో ఏకాదశి పూజలు



**సబ్బవరం, జూలై 6, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో గోపాల్ నగర్ రోడ్డు ప్రక్కన ఉన్న శ్రీకృష్ణుని ఆలయంలో తెల్లవారుజాము నుంచి ఏకాదశి పూజలు ఘనంగా జరుగుతున్నవి. ఈ కార్యక్రమానికి గోపాల్ నగర్ మరియు చిన్న గొల్లల పాలెం నుండి భారీగా జనం తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలను ఘనంగా జరిపారు. అలాగే సాయంత్రం 6 గంటలకు శ్రీకృష్ణుని మందిరం దగ్గర దీపారాధన కార్యక్రమం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో 1008 “ బిందెలతో గంగాభిషేకం



**సబ్బవరం, జూలై 6, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం గొర్లి వానిపాలెం గ్రామం లో శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి లక్ష్మీ సత్యనారాయణ కోదండ సీతారాములు కీ “1008 “ బిందెలతో గంగాభిషేకం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు అందరూ వచ్చి 1008 బిందెలతో గంగాభిషేకం చేసి స్వామి వారిని వేడుకున్నారు.సుమారు 48 సంవత్సరాల క్రితం గొర్లి అప్పలనాయుడు శ్రీ ఉమ రామలింగస్వామి దేవాలయాన్ని నిర్మించారు. అప్పటినుంచి వారి సొంత నిధులతో ఘనంగా పూజా కార్యక్రమాలను చేశారు. గొర్లి అప్పలనాయుడు సంతానమైన గొర్లి అచ్చం నాయుడు కూడా తల్లిదండ్రుల అడుగుజాడల్లో నడుస్తూ గ్రామ ప్రజలతో ప్రశంసలు పొందుతున్నారు. ఉమా రామలింగ స్వామి దేవాలయానికి పూజలు హోమాలు ఎప్పటికప్పుడు జరిపిస్తారు. వేద పండితులు రేజేటి శేఖర్ శర్మ, టి ఎస్ ఎన్ మూర్తి వేద పండితులతో మంత్రాలతో హోమాలతో దీప దీప నైవేద్యాలతో స్వామివారికి పూజా కార్యక్రమాలను నిర్వహిస్తారు. చుట్టుప్రక్కల గ్రామ ప్రజలు అందరూ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

## బిజెపి బలమైన పార్టీగా ఎదుగుదలలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకం



రావికమతం జూలై 6 మేజర్ న్యూస్: భారతీయ జనతా పార్టీ స్థాపించడంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ పాత్ర కీలకమని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు గూటాల చిన్న అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ హిందూ మత అభివృద్ధికి ఆర్ఎస్ఎస్ కు అనుబంధంగా జన సంఘ్ స్థాపించి న ఘనత ముఖర్జీదే అన్నారు. తదనంతరం జనసంఘ్ ను జనతా పార్టీలో విలీనం చేయడంతో పాటు కాంగ్రెస్ వ్యతిరేకంగా జనతా పార్టీని భారతీయ జనతా పార్టీగా తీర్చి దిద్దడంలో ముఖ్య భూమిక వహించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల నుంచి తరలివచ్చిన బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా తొలి ఏకాదశి పూజలు



**కశింకోట, జూలై 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రమైన కశింకోటలో గల శ్రీ వెంకటేశ్వర ధ్యాన మందిరంలో ఆదివారం తొలి ఏకాదశి పూజలు ఘనంగా జరిగాయి. ఉదయం నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. జగన్నాధుని తిరుగు ప్రయాణం మండల కేంద్రమైన కశింకోటలో సుభద్ర బలబద్ర సమేత శ్రీ జగనాథ స్వామి వారి తిరుగు ప్రయాణం ఆదివారం ఘనంగా జరిగింది.స్వామివారిని కష్టం కోట పురవీధులలో ఊరేగించారు. అధిక సంఖ్యలో భక్తులు గ్రామస్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఈ కార్యక్రమం రేజేటి రామాచార్యులు, రేజేటి చక్రవర్తి, రేజేటి మారుతి, రేజేటి కన్నబాబు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారి ఆలయంలో భజనలు,పారాయణాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉజ్జి సూర్య మల్లేశ్వరరావు, రెడ్డి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనపై ప్రతి ఇంటికి వెళ్లి అభిప్రాయాలు తెలుసుకోండి




**పాయకరావుపేట, జులై 6, మేజర్‌న్యూస్:** రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షులు యాళ్ళ వరహాల బాబు ఆధ్వర్యంలో పాయకరావుపేట పట్టణ బూత్ కన్వీనర్లు, యూనిట్ ఇన్చార్జిలు,క్లస్టర్ ఇంచార్జ్‌లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం పూర్తయిన సందర్భంగా సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికి వెళ్లి పరిపాలన విధానాలు,అభిప్రాయాలు,ప్రజా సమస్యలు అడిగి తెలుసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని తొందరగా పూర్తిచేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చించలపు పద్దు,మాజీ మండల అధ్యక్షులు పెద్దిరెడ్డి చిట్టిబాబు,మాజీ పట్టణ అధ్యక్షులు పెద్దిరెడ్డి శ్రీను,మలిపెద్ది వెంకటరమణ, చింతకాయల రాంబాబు,మల్లపురెడ్డి రమాకుమారి,పల్లా విలియం కేరి,కట్టా శ్రీను, జూరెడ్డి ప్రసాద్,లెక్కల గోవిందు,గొల్లపల్లి నాగు రాజాన ఆది,చిరుకూరి పేర్రాజు,కసింకోట సత్తిబాబు,ముంజులూరి దుర్గాప్రసాద్,సూర సుబ్రహ్మణ్యం,టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి



**పాయకరావుపేట, జూన్ 6, మేజర్‌న్యూస్:** భారత మాజీ ఉప ప్రధాని,స్వాతంత్ర్య సమర యోధుడు,దళిత జనోద్ధారకుడు డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి ఆదివారం పాయకరావుపేటలో ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ పాయకరావుపేట నియోజకవర్గ ఇంఛార్జి గంపల చినరాజు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సంధర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు బాబూ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆరుగుల రమేష్ , ఎంఎస్పీ నియోజకవర్గ ఇంఛార్జి సలికే గోవిందరావు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తుమ్మలపల్లి మహేష్ ,సలికే అచ్చిరాజు, కాపారపు సత్తిబాబు, మసురపు నూకరాజు, తుమ్మలపల్లి సూర్యరావు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు – ఇది ప్రజా విజయం



**ఆరిలోవ, జులై 6, మేజర్‌న్యూస్:** 13వవార్డు అధ్యర్యంలో సూపరిపాలన తొలి అడుగు కార్యక్రమంవార్డు అధ్యక్షులు పొత్రకొండ ధర్మారావు , ప్రధాన కార్యదర్శి యల్లమిల్లి సురేస్ ,టీడీపీ క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి ,కల్లూరు వెంకటేష్ ఆధ్వర్యంలో జరిగింది. ధర్మారావు, సురేష్, బాల స్వామి మాట్లాడుతూ గత ఏడాది కాలంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని,కరపత్రాలు పంచుతూ వివరించారు. 2014-2019లో అభివృద్ధి,సంక్షేమం రెండూ చేసినా,ప్రజలకు సరిగా చెప్పలేకపోయిన కారణంగా 2019లో పార్టీకి నష్టం కలిగిందని గుర్తుచేశారు.ఈసారి అలాంటి పొరపాటు జరగకూడదని,చేసిన ప్రతి మంచి పనిని ప్రజల్లోకి తీసు కెళ్తున్నామన్నారు. వైసీపీ హయంలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతిందని,కానీ ఇప్పుడు పారిశ్రామిక వేత్తలు తిరిగి విశ్వాసంతో నవ్యాంధ్రలో రూ.9.34 లక్షల కోట్లతో పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని తెలిపారు. వీటి ద్వారా 8.5 లక్షల ఉద్యోగాలు సృష్టించే అవకాశం ఉందన్నారు. గూగుల్,టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి అంతర్జాతీయ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావడం కూటమి ప్రభుత్వ ఘనత అని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే అతిపెద్ద స్థాయిలో 64 లక్షల మందికి పింఛన్లు అందిస్తుండగా,ఇందుకు ఏడాదికి రూ.34 వేల కోట్లు ఖర్చవుతున్నట్లు చెప్పారు.సూపర్ 6 హామీలలో భాగంగా తల్లికి వందనం పథకం కింద 67.27 లక్షల విద్యార్థులకు నగదు జమ చేశామని, దీపం -2 కింద ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం ఆగస్టు 15 నుంచి మహిళలకు అమలు, డీఎస్సీ ద్వారా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, అన్నదాత సుఖీభవ, మత్స్యకార భరోసాకు రూ.250 కోట్లు,204 అన్నా క్యాంటీన్లు ద్వారా రూ.5 కే నాణ్యమైన భోజనం,అర్చకులకు, నాయీ బ్రాహ్మణులకు, పాస్టర్లకు,ఇమామ్ మౌజన్లకు గౌరవ వేతనాలు అందిస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పోలవరం ప్రాజెక్టు, అమరావతి నిర్మాణం, ల్యాండ్ టైటిలింగ్ యాక్టర్ రద్దు,77 ప్రాజెక్టుల పథకాల పునరుద్ధరణ , రూ. 9.34 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు వంటి అభివృద్ధి జరుగుతుందన్నారు. ప్రతిపక్ష హోదా లేని పార్టీలు రాష్ట్రంపై విష ప్రచారం చేస్తూ,కుల, మతాల పేరిట రెచ్చగొడుతున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం లో యారాబటి సూరిబాబు , ఆర్టీసీ కనకరాజుతదితరులు పాల్గున్నారు.

# డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, ఒక ప్రముఖ భారతీయ విద్యావేత్త



**శ్రీకాకుళం, జూలై 6, మేజర్‌న్యూస్:** భారత ప్రభుత్వం యువజన వ్యవహారాల మరియు క్రీడలు మంత్రిత్వ శాఖ - మేరా యువ భారత్ మరియు NSS యూనిట్, ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల-శ్రీకాకుళం సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ జయంతి కార్యక్రమం ప్రభుత్వ డిగ్రీ పురుషుల కళాశాల సెమినార్ హాల్ యందు నిర్వహించడమైంది. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (పురుషులు) ప్రిన్సిపాల్ కె.శ్రీరాములు ముఖ్య అతిథిగా పాల్గొని యువతను ఉద్దేశించి మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ, ఒక ప్రముఖ భారతీయ విద్యావేత్త, న్యాయవాది, రాజకీయ నాయకుడని అన్నారు. ముఖర్జీ, కలకత్తా విశ్వవిద్యాలయంలో చదువుకొని తన 33 వ ఏటా అదే విశ్వవిద్యాలయంకు 1934లో (అతి పిన్న వయస్కుడైన) ఉపకులపతిగా నియమితులయ్యారని అన్నారు. మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ కె.వెంకట్ ఉజ్వల్ మాటా ్లడుతూ స్వాతంత్ర్యం తరువాత ముఖర్జీ, భారత ప్రభుత్వంలో పరిశ్రమలు మరియు సరఫరాల శాఖ మంత్రిగా పనిచేశారని... కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని వ్యతిరేకించారని అన్నారు. అతను ఇప్పటికీ ఒక ముఖ్యమైన రాజకీయ వ్యక్తిగా పరిగణించబడుతున్నారని తెలిపారు. కళాశాల (హిస్టరీ మరియు టూరిజం లెక్చరర్) బి.వరలక్ష్మి మాట్లాడుతూ కాశ్మీర్‌ను భారతదేశంలోని మిగిలిన ప్రాంతాలతో అనుసంధానించడానికి డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ ప్రాణత్యాగం చేశారాన్నారు. భారతీయులు కాశ్మీర్‌లోకి ప్రవేశించడానికి అనుమతి కోరాల్సిన ఆర్టికల్ 370ని ఉల్లంఘించినందుకు ఆయనను 45 రోజులు నిర్బంధించారని... జైలులో ఆయన మరణం దేశాన్ని కుదిపేసిందని అన్నారు. ఈ కార్యక్రమానికి NSS ప్రోగ్రాం ఆఫీసర్ ఆర్.శ్రీనివాస్ పాత్రో అధ్యక్షత వహించి మాట్లాడుతూ డాక్టర్ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి వ్యక్తిత్వాన్ని దేశానికి అందించిన సేవలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వై.పోలినాయుడు, డాక్టర్ ఆర్.హరిత (బయో టెక్నాలజీ లెక్చరర్), ఆదినారాయణ (కెమిస్ట్రీ లెక్చరర్) రవిబాబు (జువాలజీ లెక్చరర్) ఎస్.అరుణకుమారి (మ్యాథ్స్ లెక్చరర్), డాక్టర్ పి.ఎన్.చలమయ్య (జాగ్రఫీ లెక్చరర్) మేరా యువ భారత్ వాలంటీర్స్ అరుగుల దిలీప్ కుమార్, మట్ట ప్రియాంక, గార మౌనిక, యువతి యువకులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ నీలకంఠంకు నివాళి



**పలాస, జూలై 6, మేజర్‌న్యూస్:** విజ్ఞత,విలువలతో సుదీర్ఘ కాలం రాజకీయ ప్రయాణం సాగించిన పలాస మాజీ సర్పంచ్, తెదేపా సీనియర్ నాయకుడు కొల్లకోట నీలకంఠం ఆకస్మిక మృతి తీవ్ర ఆవేదనకు లోనుచేసిందని ఏపీటీపీసీ ఛైర్మన్ వజ్జ బాబూరావు అన్నారు.ఆదివారం పలాసలో జరిగిన సంస్మరణ సభలో ఆయన మాట్లాడారు.తెదేపా పార్లమెంటరీ పార్టీ ప్రధాన కార్యదర్శి పీరుకట్ల విఠల్ తన ప్రసంగంలో నీలకంఠం ఆశయాలు అనుసరణీయమన్నారు.అంతకుముందు నీలకంఠం చిత్రపటానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో నీలకంఠం సతీమణి లక్ష్మి,నాయకులు గురిటి సూర్యనారాయణ, గాలి కృష్ణారావు,బడ్డ నాగరాజు,లొడగల కామేశ్వరరావు యాదవ్,అంబటి కృష్ణమూర్తి, కుటుంబ సభ్యులు,అభిమానులు పాల్గొన్నారు.

## దళితుల సమస్యలు పరిష్కరించాలి



**రణస్థలం, జూలై 6, మేజర్‌న్యూస్:** రణస్థలం మండల కేంద్రంలో జడ్పీహెచ్ స్కూల్ వద్ద ఎపి దళిత మహాసభ కార్యవర్గ సమావేశం మండల అధ్యక్షులు టొంపల సూరప్పుడు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో నియోజకవర్గంలోని పలు దళితుల సమస్యలు, భూసమస్యలు గూర్చి చర్చించి, సంఘం భవిష్యత్తు కార్యక్రమాల గూర్చి పలు నిర్ణయాలు తిటీసుకోవటం జరిగింది. ఈ సమావేశంలో గౌరవ అధ్యక్షులు సాకేటి పోతయ్య, జిల్లా ఉపాధ్యక్షులు దత్తి గోవింద, సీనియర్ నాయకులు పల్ల నీలయ్య, దుక్క ఆదినారాయణ, మండల కోశాధికారి నేతల పెంటయ్య, మండల కార్యదర్శి సోమాధుల రమణ, ఆర్గనైజింగ్ కార్యదర్శి లండ చిన్నబాబు, మీడియా కన్వీనర్ ముక్కు రాము, జాయింట్ కార్యదర్శి కోండ్రు రాంబాబు, లావేరు మండల కన్వీనర్ గంట్లాన మారేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న సీమెన్స్

**సంతబొమ్మాళి, జులై 6, మేజర్‌న్యూస్:** మండలం లో మరువాడ పంచాయతీ చౌక్కర వానిపేట గ్రామానికి చెందిన మూగు రాజు తాపీ మేస్త్రి పని చేస్తూ జీవనం సాగించేవారు.అకస్మాత్తుగా పని చేస్తూ కాలుజారి కింద పడటంతో వెన్నెముక మరియు కాలికి గాయం తగిలి మంచాన పడటంతో దీంతో ఆ కుటుంబం వీధిన పడి కుటుంబ పోషణ కోసం ఇబ్బంది పడుతున్న తరుణంలో



సూరాడవాని పేట గురుదేవునిపేట చౌక్కరవానిపేటకు చెందిన సిమెన్స్ కలిసి ఆ కుటుంబానికి చేయుతగా 10000 రూపాయిలు ఆర్థిక సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో సిమెన్స్ సూరాడ.రాయుడు, సూరాడ.గురునాధం, చౌక్కర. ప్రసాద్, అర్జాల.రాజు,చౌక్కర. లక్ష్మనరావు, సూరాడ. లక్ష్మణ, సూరాడ.ఎర్రనాయుడు పాల్గొన్నారు.

## పూడిమడక జగన్నాథ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజా కార్యక్రమాలు





**అచ్యుతాపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** పూడుమడక గ్రామంలో జగన్నాథం భూదేవి సమేత వైకుంఠ స్వామి ఆలయంలో తొలి ఏకాదశి విశేష పూజలులి పాల్గొన్న.. ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ అనకాపల్లి జిల్లా ...అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ ఏకాదశి జగన్నాథం స్వామి... ఆలయ కమిటీ.నేతృత్వంలో తొలి ఏకాదశి పూజా కార్యక్రమాలు వేద పండితులు చామర్తి శ్రీనివాసాచార్యులు చేతుల మీదుగా అంగరంగ వైభవంగా తులసి పూజ అభిషేకములు నిర్వహించారు....ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ తొలి ఏకాదశి అనగా స్వామి నిద్రించే రోజు కాబట్టి దీనిని శయన ఏకాదశి అని కూడా అంటారు. సతీ సక్కుబాయి ఈ శయన ఏకాదశి నాడే మోక్ష ప్రాప్తి పొందింది. తొలిఏకాదశి నాడు రోజంతా ఉపవాసం ఉండి, రాత్రికి జాగారం చేసి, మర్నాడు ద్వాదశినాటి ఉదయం విష్ణుమూర్తిని పూజించి తీర్థప్రసాదాలను స్వీకరించి ఆ తర్వాత భోజనం చేస్తే జన్మజన్మల పాపాలు ప్రక్షాళనమవుతాయని నమ్మకం.ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి వైకుంఠ జగన్నాథ స్వామి రథం స్వామి ఆలయం వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఏడు వారాలు నిష్ఠతో పూజ చేసి ఏడు ప్రదర్శనలు స్వామి వారి ఆలయం చుట్టూ తిరిగి ప్రదర్శలు చేసి స్వామివారిని కోరిన కోర్కెలు తీర్చుతారని భక్తులకు ప్రగాఢ నమ్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సేవకులు భక్తులు అధిక సంఖ్యలో జనసేన టిడిపి బిజెపి నాయకులు గ్రామ ప్రజలు యువకులు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## జూనోటిక్ వ్యాధులపై అవగాహన అవసరం



**శ్రీకాకుళం జూలై 6, మేజర్‌న్యూస్:** పెంపుడు జంతువుల నుంచి మనుషులకు సంక్రమించే జనోటిక్ వ్యాధులు పట్ల అప్రమత్త తో మెలగాలని జిల్లా పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కంచరాన రాజగోపాలరావు పేర్కొన్నారు. వెటర్నరీ పోలీ క్లినిక్ ఆవరణలో ప్రపంచ జూనోసిస్ దినోత్సవం నిర్వహించారు.. ఈ సందర్భముగా పెంపుడు జంతువుల యజమానులకు జూనోటిక్ వ్యాధులపై అవగాహన కల్పించారు.పశువుల నుండి మనుషులకు సంక్రమించే వ్యాధుల్లో రేబిస్, మెదడువాపు, బర్డ్ ఫ్లూ, స్వైన్ ఫ్లూ, ఆంత్రాక్స్, లెప్టోస్పైరాసిస్, బ్రుసెల్లోసిస్ ముఖ్యమైనవి వీటిపై జాగ్రత్తగా ఉండాలని పెంపుడు జంతువుల యజమానులను. కోరారు.ఈ కార్యక్రమంలో బహుళార్థక పశువైద్యశాల ఉపసంచాలకులు డాక్టర్ బి.గణపతి రావు మాట్లాడుతూ పెంపుడు జంతువుల యజమానులు పాటించవలసిన యాజమాన్య పద్ధతులు గురించి వివరించారు.శ్రీకాకుళం జిల్లా పశు వ్యాధి నిర్ధారణ కేంద్రం డాక్టర్ వై.వి. కృష్ణారావు మాట్లాడుతూ పెంపుడు జంతువులుకు వేయవలసిన టీకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమంత్ కుమార్, పారా వెటర్నరీ సిబ్బంది, శిక్షణ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో 602 పెంపుడు జంతువులకు యాంటీ రాబిస్ టీకాలు వేయడం జరిగినది.

## గట్కా అసోసియేషన్ రిఫ్రీగా ఆవాల చిన్న

**నరసన్నపేట, జూలై 6, మేజర్‌న్యూస్:** నరసన్నపేట సిలంబం కోచింగ్ సెంటర్ నిర్వాహకులు ఆవల చిన్న గట్కా అసోసియేషన్ రిఫరీగా ఎంపికయ్యారు. సౌత్ ఇండియా ఘట్కా చైర్మన్ సురేంద్ర సర్టిఫికెట్ ఐడి కార్డును అందజేసినట్టు చిన్న తెలియజేశారు. విజయవాడ ఆంధ్రప్రదేశ్ గట్కా అసోసియేషన్ రిఫ్రీ & కోచ్ ట్రైనింగ్ ప్రోగ్రాం 5 6 తేదీలలో ( రెండు రోజులుగా) క్రీడా వికాస కేంద్రం కృష్ణ




లంకలో నిర్వహించారు. ఆవాల చిన్న నరసన్నపేట లోని సిలబం కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నారు. గతంలో సిలంబం పోటీల్లో చిన్నా దగ్గర కోచింగ్ తీసుకుంటున్న అనేక మంది విద్యార్థులకు రాష్ట్ర జిల్లాస్థాయి పథకాలు లభించాయి. ఆవాల చిన్న రిఫ్రీగా ఎంపిక అవడం పట్ల నరసన్నపేట సెలంబం కోచింగ్ సెంటర్ నిర్వాహక ప్రతినిధులు, విద్యార్థులు శు భాకాంక్షలు తెలియజేశారు.

# అసంపూర్తిగా నిర్మితమై ఉన్న కళ్యాణ మండపానికి నిధులు మంజూరు

## - 80.40లక్షల వ్యయంతో కళ్యాణ మండపం పనులు పునఃప్రారంభం

## - 5 వ వార్డ్ కార్పొరేటర్ మొల్లి హేమలత



**మధురవాడ, జూలై 6, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్-2 పరిధి 5వ వార్డు సాయిరాంకాలనీ ఫేస్-3 లో అసంపూర్తిగా నిర్మితమైన కళ్యాణ మండపానికి 80.40లక్షల వ్యయంతో పునః ప్రారంభ పనులకు ఆదివారం కార్పొరేటర్ మొల్లి హేమలత శంకుస్థాపన చేశారు.స్థానిక ప్రజల అవసరార్థం నిర్మిస్తున్న ఈ కళ్యాణమండపం పూర్తయితే తమ అవసరాలకు శుభకార్యాలకు ఎండా,వాన నుండి తమ కష్టాలు గట్టెకుతాయని సాయిరాం కాలనీ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు. కళ్యాణ మండపం పనులు ప్రారంభం కావడంతో శాసనసభ్యులు గంటాకు, కార్పొరేటర్ మొల్లి హేమలతకు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం 5వ వార్డ్ లో జరుగుతున్న అభివృద్ధి పనులను కార్పొరేటర్ మొల్లి హేమలత పరిశీలించారు.ఈసందర్భంగా కార్పొరేటర్ హేమలత మాట్లాడుతూ... గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ప్రజల అవసరాలకు అనుగుణంగా ఇక్కడ కళ్యాణ మండపం పనులు ప్రారంభించి కొంతమేర పనులు చేపట్టడం జరిగిందని, అనంతరం వచ్చిన వైసిపి ప్రభుత్వంలో ఈ కళ్యాణ మండపానికి ఎటువంటి నిధులు మంజూరు చేయలేదని, నేను కార్పొరేటర్ గా ఎన్నికైన తర్వాత జరిగిన అన్ని కౌన్సిల్ సమావేశాల్లో ఈ అసంపూర్తిగా ఉన్న కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయాలని పలుమార్లు అడగడం జరిగిందని, చాలాసార్లు గౌరవ మేయర్ మరియు జీవీఎంసీ కమిషనర్లకు చాలా సార్లు వినతి పత్రాలు రూపంలో కూడా తెలియజేశామని, గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసిందని,కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గౌరవ భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు సహకారంతో వార్డులో గల దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారమార్గం దొరికిందని,ప్రజల సమస్యలను దృష్టిలో పెట్టుకుని కళ్యాణ మండపాలు,రోడ్లు,కల్వట్లు, మెట్ల మార్గాలు, పార్కులు అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. పనులను పర్యవే క్షించి ప్రజలకు అసౌకర్యాలు కలగకుండా రాకపోకలకు అణువుగా నాణ్యతా లోపం లేకుండా పనులు త్వరితగతిన పూర్తి చేయాలని గుత్తయిదారులకు తెలియజేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మొల్లి లక్ష్మణరావు, విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షులు వాండ్రాశి అప్పలరాజు,కొండపు రాజు, బొడ్డేపల్లి రంగారావు, ఆవాల నీలయ్య,పాపారావు, యోగేశ్వరరావు , జగన్నా థం, ఆవాల నారాయణ రావు, కొల్లి దేవి ,దువ్వు రమణ, మోహన్, ఒలేటి శ్రావణ్, జ్యోజిబాబు, రాజు కాలనీ మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య జేమ్స్ స్టీఫెన్‌కు గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు




**విశాఖపట్నం, జూలై 6, మేజర్‌న్యూస్:** పరిశోధన, సామాజిక ఆవిష్కరణలకు చేసిన కృషికి గుర్తింపుగా ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్ కు ప్రతిష్టాత్మకమైన గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలెన్స్ అవార్డు లభించింది. ఈ మేరకు పోలాండ్‌లోని బైడ్‌గోస్జ్‌లోని డబ్ల్యు ఎస్ జీ యూనివర్సిటీలో జరిగిన ప్రతిష్టాత్మక స్ప్రింగర్ అంతర్జాతీయ సదస్సు "నెట్‌వర్కింగ్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఎక్స్‌పర్ట్ అప్లికేషన్స్ అండ్ సెక్యూరిటీ" (ఎన్ ఐ సి ఈ టీ స్ 2025)లో ముఖ్య వక్తగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన నెక్సస్ ఎనర్జీ అవార్డ్స్ 2025లో ఆచార్య జేమ్స్ స్టీఫెన్ గ్లోబల్ రీసెర్చ్ ఎక్సలేషన్ అవార్డు ను ప్రముఖుల చేతుల మీదుగా అందుకున్నారు. సాంకేతికత, భద్రత, సామాజిక అనువర్తనాలలో అభివృద్ధి చెందుతున్న పోకడలపై నిపుణులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మేకా జేమ్స్ స్టీఫెన్ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చైర్ చేపట్టిన పరిశోధనా కార్యక్రమాలను, ముఖ్యంగా "కృత్రిమ మేధస్సు ఆధారిత డిజిటల్ అక్షరాస్యత వేదిక ద్వారా అట్టడుగు వర్గాలకు సాధికారత" అనే ప్రధాన ప్రాజెక్టుపై ముఖ్య ప్రసంగం చేశారు. ఈ ప్రాజెక్ట్ గ్రామీణ, అట్టడుగు వర్గాల ప్రజలను డిజిటల్‌గా అభివృద్ధి చేయడానికి కృత్రిమ మేధస్సును ఉపయోగించి అక్షరాస్యత మరియు సామాజిక సమ్మిళితత్వాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా పనిచేస్తోంది. దీనిలో అభివృద్ధి చేయబడిన ఒక నమూనా అప్లికేషన్ విశాఖజిల్లా లోని పెందుర్తి మండలంలో ఐదు గ్రామాలలో విజయవంతంగా అమలు చేశారు. సామాజిక న్యాయం, అట్టడుగు వర్గాలందరికీ సమాన అవకాశాలపై దృష్టి సారించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆదర్శాలకు అనుగుణంగా, సాంకేతికత సహకారంతో సామాజిక ఉన్నతికి శక్తివంతమైన సాధనాలుగా ఎలా ఉపయోగపడతాయో ప్రొఫెసర్ స్టీఫెన్ తెలియజేశారు. ఈ సదస్సులో పలువురు పరిశోధకులు నిపుణులు పాల్గొన్నారు.

## గరంపూడి వద్ద ప్రమాదం మట్టవానిపాలెం వ్యక్తి మృతి



**రావికమతం, జూలై 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం తగరంపూడి వద్ద ఆదివారం గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ప్రమాదంలో మట్టవాని పాలెం గ్రామానికి చెందిన బలిరెడ్డి ప్రసాద్ 46 అక్కడికక్కడే మృతి చెందగా భార్య ఉష తీవ్ర గాయాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. తుంపాల లో ఉన్న తన సొంత భూమిలో వరి విత్తనాలు పోసేందుకు ఉదయం మట్టవానిపాలెం నుంచి భార్యాభర్తలు ద్విచక్ర వాహనంపై వెళ్లారు. తిరుగు ప్రయాణంలో తగరంపూడి వద్ద గుర్తుతెలియని వాహనం ఢీ కొట్టింది. వీరికి భరత్ 20, భార్గవ్ 18 సంతానం. ప్రసాద్ అకాల మరణంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.


## మద్యం మొత్తా... స్పిరిట్ మొత్తా..!

### మద్యం షాపు ముందు స్పృహ కోల్పోయిన యువకుడు



**అచ్యుతాపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** అచ్యుతాపురం: స్థానిక ప్రభుత్వ మద్యం షాపు ముందు ఓ యువకుడు మద్యం తాగిన కొద్ది నిమిషాల్లోనే స్పృహ కోల్పోయి కుప్పకూలిన సంఘటన సమాజంలో కలత రేపింది. ఈ ఘటనపై వివిధ ఆరోపణలు వినిపిస్తున్నాయి. తాజాగా, మద్యం షాపుల్లో కల్తీ మద్యం విక్రయాలపై తీవ్ర ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ సంఘటన మరింత తీవ్రత సంతరించుకుంది. తాగిన వెంటనే స్పృహ కోల్పోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది సాధారణ మద్యం వల్లనా లేదా స్పిరిట్ మద్యం వల్లనా అన్న అనుమానాలు జన్మించాయి. ప్రజల ఆరోగ్యాన్ని క్షీణత చెందించే ఈ పరిస్థితిని గమనించి, ప్రభుత్వం సంబంధిత అధికారులకు తక్షణ విచారణ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## కాంగ్రెస్ సమన్వయకర్త ఎమ్మెల్యేని కలిసి సమస్యలపై చర్చించారు



**అచ్యుతాపురం, జూలై 6, మేజర్‌న్యూస్:** గత 20 సంవత్సరాలుగా నిర్లక్ష్యానికి గురైన అనకాపల్లి అచ్యుతాపురం రహదారిని నిర్మాణ పనులను వేగవంతం చేస్తున్న ఎలమంచిలి నియోజకవర్గ గౌరవ శాసనసభ్యులు సుందరపు విజయ్ కుమార్ని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి తనకాల అనంతరావు జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎన్ వి ఆర్ రాహుల్ అభినందించారు స్థానిక ఎస్ టి బి ఎల్ వారి నివాసం వద్ద ఎమ్మెల్యే గారి నివాసం వద్ద కలిసి నియోజకవర్గంలో పలు సమస్యలను విజయ్ కుమార్ గారికి వివరించడం జరిగింది సందర్భంగా అనంత రావు మాట్లాడుతూ పూడిమడక గ్రామానికి చెందిన చొడిపల్లి ఎర్రియ్య కుటుంబాన్ని ఆదుకోవాలని,అలాగే ఎస్ ఈ జెడ్ పరిశ్రమలలో తరచుగా జరుగుతున్న ప్రమాదాలను నివారించాలని, రైతులకు అందుబాటులో విత్తనాలను ఎరువులు అందజేయాలని అచ్యుతాపురం రహదారి నిర్వాసితుల న్యాయమైన పరిష్కారం అందజేయాలని, అర్హత ఉండి తల్లికి వందనం పథకం అందని,లబ్ధిదారులు సమస్యలను పరిష్కరించాలని కోరారు.